


నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 7 డిసెంబర్ 2025 16 పేజీలు




## పరుగులు తీస్తున్న
# పల్లె పోరు..

- పూర్తయిన రెండవ విడత నామినేషన్ల ఉపసంహరణ
- అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు
- పోటాపోటీగా ప్రచారం
- ఈనెల 9న తొలి విడత ఎన్నికల ప్రచారం ముగింపు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సమీపిస్తుం డడంతో గ్రామాల్లో ప్రచారం జోరందుకుంది. మొదటి విడతలో సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాలు, నల్లగొండ జిల్లాలో ని 14 మండలాలలో పోలింగ్ జరగ౨ంది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారం పరుగులు తీస్తుంది. పల్లె పోరు హోరెత్తుతుంది. మొదటి విడత ఎన్నికల ప్రచారం ఈనెల 9 సాయంత్రం తో ముగియనుంది. ఈనెల 11న పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు జరుగుతుంది. మొదటి విడత ఎన్నికల ప్రచార గడువు కేవలము మరో మూడు రోజులు మాత్రమే ఉండడంతో అభ్యర్థుల ప్రచారము జోరందుకుంది. ఇంటింటికి వెళ్లి ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు.

2లో






- రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు అందిస్తాం... సేవకులను సర్పంచులుగా ఎన్నుకోండి...
- దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలబెడతా...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## దేవరకొండ గడ్డ
# కాంగ్రెస్ అడ్డా

నల్గొండ (దేవరకొండ) ప్రతినిధి. ప్రభాతవార్త : రాబోయే రోజుల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలబెడతా మని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి హాజరై సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

2లో


# హోరెత్తుతున్న పల్లెలు

- రేపటితో ముగియనున్న మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ గడువు ఎమ్మెల్యేల,
- ముఖ్య నేతలను వేడుకుంటున్న సర్పంచ్ అభ్యర్థులు
- గెలిచే వ్యక్తే మనోడు అనే ధోరణిలో నాయకులు
- సామాజిక విశ్లేషణలో అభ్యర్థులు
- ఓట్ల లెక్కల్లో మునిగిన పోటీదారులు
- తొలి విడత ఉమ్మడి జిల్లాలో 45 గ్రామాలు ఏకగ్రీవం

## రెండు దపాల్లో ముగిసిన అభ్యంతరల స్వీకరణ..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: స్థానిక ఎన్నికల సందడితో పల్లె రాజకీయాలు ప్రస్తుతానికి తెగ వేడెక్కిపోయాయి. రెండు దఫాల్లో అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ పూర్తవడంతో, మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ గడువు రేపటితో ముగియనుంది. దీంతో పల్లె ప్యాలిటిక్స్ మరింత మసిలిపోతూ సర్పంచ్ అభ్యర్థుల పరుగులు, పెద్ద నాయకుల ఇళ్ల దారులు మరింత రద్దీగా మారాయి.

2లో



# వేడెక్కిన పల్లె

మొదటిపేజీ తరువాయి

### నాయకులను వేడుకుంటున్న సర్పంచ్ అభ్యర్థులు...

నామినేషన్ల ఉపసంహరణ సమయం దగ్గరపడుతున్న కొద్దీ అభ్యర్థులు తమ పోటీదారులను కన్విన్స్ చేసేందుకు పెద్ద నాయకులను ఆశ్రయిస్తున్నారు. ఎవరైనా గెలవాలి అంటే మనోడే గెలవాలనే భావజాలంతో ఎమ్మెల్యేలు, కీలక నేతలు తుదిగంటల్లో సర్దుబాట్లపై దృష్టి పెట్టారు. కొన్ని చోట్ల అభ్యర్థులు వర్గీయత, సామాజిక సమీకరణల ఆధారంగా ఒప్పందాలకు మొగ్గుచూపుతుండగా, మరికొన్ని చోట్ల పోటీ మరింత ఘర్షణాత్మకంగా మారుతోంది.

### సామాజిక సమీకరణలే కీలకం...

ఏ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి ఎంత మద్దతు?గ్రామంలో ఏ వర్గం ఓట్లు ఎలా పంచుకోబోతున్నాయి? కౌంటింగ్‌లో ఎవరికెంత లీడ్ రావొచ్చు?పార్టీలు నేరుగా వ్యవహరించకపోయినా, పల్లెల్లో కులపరమైన సమీకరణలు, వర్గాల బలం,బలహీనతలు అభ్యర్థుల భవిష్యత్తును నిర్ణయిస్తున్నాయి.స్థానిక ఎన్నికల సందడితో పల్లె రాజకీయాలు ప్రస్తుతానికి తెగ వేడెక్కిపోయాయి. రెండు దఫాల్లో అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ పూర్తవడంతో, మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ గడువు రేపటితో ముగియనుంది. దీంతో పల్లె పాలిటిక్స్ మరింత మసిలిపోతూ సర్పంచ్ అభ్యర్థుల పరుగులు, పెద్ద నాయకుల ఇళ్ల దారులు మరింత రద్దీగా మారాయి.

### నేతలను వేడుకుంటున్న అభ్యర్థుల..

మూడో విడతలో బరిలో ఉన్న అభ్యర్థులు ఎమ్మెల్యేల,మాజీ ఎమ్మెల్యేల నుంచి మాజీ ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ వరకు అందరినీ సంప్రదిస్తూ మద్దతు కోసం లైన్లో నిలుస్తున్నారు. నాయకులు మాత్రం పరిస్థితిని గమనిస్తూ గెలిచే వ్యక్తే మనోడు అనే ధోరణి ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తుంది.కొన్ని చోట్ల ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు ఆశావాహులు టిక్కెట్ కోసం తలపడుతుండగా, వారిని ఒప్పించే బాధ్యతను స్థానిక నాయకులు భుజాన వేసుకున్నారు.అభ్యర్థులు ప్రస్తుతం తీవ్రంగా విశ్లేషిస్తున్న అంశం సామాజిక సమీకరణలు. కులవర్గాలు, వారి సంఖ్య, గత ఎన్నికల్లో చూపిన ఓటింగ్ తీరు, వర్గ నేతల ప్రభావం వంటి అంశాలపై లోతైన అంచనలు వేస్తున్నారు.గ్రామస్థాయిలో 50నుంచి60 ఓట్ల తేడా కూడా సర్పంచ్ కుర్చీని నిర్ణయించే పరిస్థితి కనిపిస్తోంది.కొన్ని గ్రామాల్లో వలస వెళ్ళిపోయిన ఓటర్లు తిరిగి రానుండడంతో వారి ఓట్లను మళ్లించేందుకు అభ్యర్థులు ప్రత్యేకంగా సంప్రదింపులు మొదలుపెట్టారు.

### ఓట్ల లెక్కల్లో మునిగిపోయిన పోటీదారులు..

అధికారిక ప్రచారం మొదలుకాకముందే అభ్యర్థులు తమ ఓట్ల లెక్కలు తేలుస్తూ, ప్రతి వర్గంపై హోమ్‌వర్క్ చేస్తున్నారు. ఎవరెవరికి ఎంత మంది బంధువులు గ్రామంలో ఉన్నారు? ఏ కుటుంబాలు ఎవరితో అసంతృప్తిగా ఉన్నాయి? పింఛన్లు,సీఎంఆర్ నిధుల సహాయం, ఇళ్ల పనులు ఎవరికి పెండింగ్‌లో ఉన్నాయి? ఇలాంటి మైక్రో డేటా ఆధారంగా అభ్యర్థులు ఆచితూచి వ్యూహాలు రూపొందిస్తున్నారు.కొన్ని గ్రామాల్లో యువ ఓటర్లు కీలకంగా మారడంతో వారికి ప్రత్యేక ప్రచార బృందాలు ఏర్పాటు చేసిన సంఘటనలు కూడా గమనించబడ్డాయి.

### ఉమ్మడి జిల్లాలో 45 గ్రామాలు ఇప్పటికే ఏకగ్రీవం..

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 17 82 గ్రామపంచాయతీలో తొలి విడత నిర్వహించిన 28 మండలాల్లో 630 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా 45 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 73 మండలాల పరిధిలో 1782 గ్రామపంచాయతీల్లో తొలి విడత 630 గ్రామ పంచాయతీల నిర్వహణకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ షెడ్యూల్ ఇప్పటికే పూర్తయింది .నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు గ్రామాల్లో హోరా హోరిగా ప్రచారం కొనసాగిస్తున్నారు. తొలి విడత సూర్యాపేట జిల్లాలో 8 మండల పరిధిలోని 159 గ్రామపంచాయతీలకు, వాటి పరిధిలోని 3791 వార్డులకు ,నల్గొండ జిల్లాలో 14 మండలాల పరిధిలోని 318 గ్రామ పంచాయతీలకు, వాటి పరిధిలోని 8575 వార్డులకు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆరు మండలాల పరిధిలో 153 గ్రామ పంచాయతీలకు ,వాటి పరిధిలోని 3292 వార్డులకు ఈనెల 11న ఎన్నికలు జరగనున్నాయి.మొదటి విడతలో ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో 45 గ్రామాలు ఏకగ్రీవంగా ప్రకటించబడ్డాయి.ఒక్కో గ్రామంలో రాజకీయ నాయకులు, స్థానిక వర్గ పెద్దలు కలిసి అభ్యర్థులను ఒప్పించి ఏకగ్రీవాలను సాధించారని గ్రామస్థుల వర్గాలు చెబుతున్నాయి. అయితే ఏకగ్రీవాల వెనుక ఒత్తిడి, ఒప్పందాలు, స్థానిక లాభనష్టాల లెక్కలు ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇదిలా ఉంటే కొన్ని గ్రామపంచాయతీలో పెద్ద డ్రామా జరిగే అవకాశం ఉన్న కొన్ని గ్రామాల్లో చివరి నిమిషంలో బలవంతపు ఉపసంహరణల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

### రేపటితో ఉపసంహరణ..

మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ గడువు రేపటితో ముగుస్తుం డడంతో గ్రామాల వారీగా అసలు పోటీ చిత్రం బయటపడనుంది.బలమైన అభ్యర్థులు ఎదురుపడుతున్న చోట చివరి నిమిషంలో ఒత్తిడితో పోలింగ్ వాతావరణం మరింత వేడెక్కి పల్లెల్లో ప్రచార యుద్ధం ఉధృతం కానుంది.

# పరుగులు తీస్తున్న పల్లె పోరు

మొదటిపేజీ తరువాయి

తమను గెలిపించాలని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఓటర్లకు అభ్యర్థులు హామీ ఇస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీ చేసే అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. రెండవ విడతలో నల్లగొండ జిల్లాలో 10 మండలాలు, సూర్యాపేట జిల్లాలో 8 మండలాల పరిధిలోని గ్రామాలలో ఎన్నికలు జరగనున్నాయి. శనివారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తయింది. అభ్యర్థులకు గుర్తులను కూడా కేటాయించారు. నేటి నుండి ఇక అభ్యర్థులు ప్రచార రంగంలోకి దూకనున్నారు. ప్రచారానికి పదును పెట్టేందుకు పక్కా వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. గుర్తుల కేటాయింపుతో రెండో విడతలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు 15,586 వార్డులు ఉన్నాయి. మొదటి విడతలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 45 గ్రామాల సర్పంచ్ల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రెండో విడతలో కూడా పలు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. నడిగూడెం మండలంలో బృందావనపురం, శ్రీరంగాపురం, చాకిరాల గ్రామాల సర్పంచులు ఏకగ్రీవమయ్యాయి.

అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరికొన్నిచోట్ల ఏకగ్రీవమైన గ్రామ సర్పంచుల వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు గుర్తుల కేటాయింపులు ఉండటంతో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీ సర్పంచుల పూర్తి సమాచారం తెలియ రాలేదు. మూడో విడతలో కూడా పలు గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు వివిధ పార్టీల నాయకులు కుస్తీ పడుతున్నారు. బుజ్జగింపుల పర్వం కొనసాగుతుంది. ఎన్నికల సందర్భంగా సమస్యలు ఏర్పడితే సమాచారాన్ని తెలిపేందుకు ఫోన్ నెంబర్ 9676 84 5846 కు సమాచారం ఇవ్వాలని జిల్లా సాధారణ పరిశీలకులు రవి నాయక్ అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని, ఫెసిలిటేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, మెటీరియల్ పంపిణీ, వాహనాల ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి స్టేజ్ 1 ఆర్వోలు 37 ఏ రిజిస్టర్లో సర్వీస్ ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, స్టేజ్ 2 ఆర్ ఓ లు 37 సి రిజిస్టర్లో ఎన్నికలలో విధులు నిర్వహించే వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులు సంబంధిత గ్రామపంచాయతీలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులు ఉన్నాయా లేవా పరిశీలించాలని పోలింగ్ తర్వాత కౌంటింగ్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ అన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో సూక్ష్మ పరిశీలకులు జోనల్ ఆఫీసర్లు కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడు విడతల గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామని ఈ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమైంది అన్నారు. వీరు ఒకరోజు ముందుగానే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు.

నివేదికలు ఎన్నికల నిబంధనలకు లోబడి సమర్పించాలన్నారు. జోనల్ అధికారులు 7, 8 గ్రామ పంచాయతీలకు ఒక రూట్ మ్యాప్ ఏర్పాటు చేసుకుని ఎలక్షన్ సిబ్బందిని పోలింగ్ సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు చేర్చే విధంగా చూడాలన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు మండల కేంద్రానికి సమస్యాత్మక గ్రామాలకు దగ్గరగా అందుబాటులో ఉండాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉండగా మొదటి విడతలో జరిగే 159 గ్రామాలలో 47 సమస్యాత్మక గ్రామాలుగా రెండో విడతలో 181 గ్రామాలలో 65, మూడో విడతలో 146 గ్రామాలలో 58 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఒక్కొక్క విడతలో 1500 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసే విధంగా జిల్లా ఎస్పీ నర్సింహ చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ఐదు అంచల భద్రతను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు వివిధ నేరాలకు పాల్పడిన 549 మందిని బైండోవర్ చేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఘర్షణలకు పాల్పడిన సృష్టించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. మొదట విడత ఎన్నికల ప్రచారం ఈనెల తొమ్మిది సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుంది. జిల్లా సరిహద్దులలో ఏడు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఎన్నికలలో భాగంగా జిల్లాలో విస్తృత తనిఖీలు నిర్వహించి ఇప్పటివరకు 97 కేసులు నమోదు చేశారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఒకవైపు అధికారులు మరోవైపు పోలీస్ శాఖ అధికారులు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నారు. మొదటి విడత ఎన్నికలకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయాల్లో శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే కార్యక్రమం ప్రారంభమైంది. నేడు రెండో విడత ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే కార్యక్రమం ప్రారంభమవుతుంది.

# దేవరకొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లో, గంజాయిని అరికట్టడంలో, విద్య, వైద్యం, తదితర రంగాలలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. డిసెంబర్ 8, 9 తేదీలలో మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి ,సంక్షేమాలను ప్రపంచానికి కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, దేవరకొండ నియోజకవర్గానికి నర్సింగ్ కళాశా లను ఇస్తామని, ఇందుకుగాను వెంటనే అంచనాల రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. దేవరకొండ నియోజకవర్గం లో తండాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కు రహదారులు నిర్మించేందుకు అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి ,అలాగే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ మంత్రులను దేవరకొండ కు పంపించి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరిన విధంగా దేవరకొండ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించేలా పంపిస్తామని తెలిపారు. గిరిజనులు అత్యధికంగా ఉండే దేవరకొండ, అచ్చంపేట ప్రాంతాలలో మద్దిమడుగును పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసుకుందామని అన్నారు. దేవరకొండ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి గతంలో నిధులు ఇవ్వడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయ పనులను పూర్తి చేసేందుకు రానున్న ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు .దేవరకొండ జూనియర్ కళాశాల అభివృద్ధికి 6 కోట్ల నిధులు ఇస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెండ్లిపాకల తో పాటు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ల ఈ అసెంబ్లీ హయంలోనే పూర్తి చేస్తామని, అలాగే ఎస్ఎల్ బి సీని, డిండిని పూర్తి చేస్తామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రెండేళ్లలో 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ,24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, 25 లక్షల ముప్పై ఐదువేల రైతు కుటుంబాలకు 25614 కోట్ల రైతు రుణమాఫీ చేశామని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నామని, ఐటిడిఏ, చెంచులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అదనంగా 25 వేల ఇండ్లు ఇవ్వడానికి ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చామన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2004 2014 వరకు లంబాడి తండాలు, ఆదివాసిగూడలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు. రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల మంది సన్న బియ్యం తింటున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వటం లేదని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం వల్ల రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు బాగుపడుతున్నాయని ఆయన చెప్పారు. అవసరమైన, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని, దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు .

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ...** 2 ఏళ్లలో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి ,సంక్షేమం కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని అన్నారు. నల్గొండ జిల్లాలోని రెండు లక్షల 50000 మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, జిల్లాలో లక్ష రేషన్ కార్డులు ఇచ్చామని, ధాన్యం కొనుగోలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని తెలిపారు.

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ...** రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ లాగానే దేవరకొండను రెండవ కొడంగల్ గా చూసుకోవాలని కోరారు. దేవరకొండ నియోజక వర్గానికి రహదారులు మంజూరు చేయాలని కోరారు.ఇటీవలే 254 కోట్లతో హ్యాం రోడ్లు మంజూరు కాగా, రాష్ట్రవ్యాప్తంగా 11 వేల కోట్లతో రోడ్లకు టెండర్లు పిలిచామని, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దేవరకొండ, అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి నిలపాలని, దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుంచి 200 పడకులకు స్థాయి పెంచాలని కోరారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుండి 200 పడకలకు పెంచాలని, దేవరకొండకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని, పెండ్లి పాకలతో పాటు ,ఇతర పెండింగ్ లిఫ్ట్ ఇరిగేషన్లు అన్ని పూర్తి చేయాలని, దేవరకద్ర జూనియర్ కళాశాలకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని, డిండి , చందంపేట మండలాలలో తాగునీటిని సరఫరా చేయాలని కోరారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నార్కెట్పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ని భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు గ్రామ మాజీ సర్పంచ్ కొండూరు శంకర్ గౌడ్ . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు యువకులు పాల్గొనడం జరిగింది.

# పాకాల బేసిన్ పరిశీలనకు ఎం జి యు జియాలజీ విద్యార్థులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06



ఎం జి యు జియాలజీ విభాగ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వరంగల్ జిల్లాలోని పాకాల బేసిన్ ను శనివారం విద్యార్థులు సందర్శించారు. అక్కడి ఫోటోగ్రఫీ,ఖనిజాలు,ఇనుప దాతువులు, డోలమైట్, ఇసుక రాళ్లు, శిలజాలు, మృత్తికల వయసు వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ పర్యటనలో విభాగ అధిపతి డా ఆంజనేయులు, డా మశ్చందర్ విద్యార్థుల వెంట ఉన్నారు.

# మహాన్యాస పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06

హరి హర క్షేత్రమైనటువంటి నార్కెట్పల్లి మండల కేంద్రంలోని గోపాలపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో గల శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో నేడు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం నిర్వహించబడుతున్నదని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి కార్యనిర్వాణా అధికారి చిట్టెడు వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ప్రతినెల పౌర్ణమి రోజున మాస కల్యాణం స్వామివారి జన్మనక్షత్రమైన రోహిణి నక్షత్రం రోజున సుదర్శన హోమం ఆరుద్ర నక్షత్రం రోజున మహన్యాస పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం మాస శివరాత్రి రోజున శివ కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహింపబడుతున్నందున భక్తులు వారికి అనుకూలమైన రోజులలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పూజా కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించాలని తెలిపారు.

# ఎంజీయూ అధ్యాపకునికి వీనస్ ఇంటర్నేషనల్ రీసర్చ్ అవార్డు.

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06

వీనస్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు చెన్నై లో నిర్వహించిన కార్యక్రమంలో నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి కి మార్కెటింగ్ రంగంలో తన పరిశోధనకు గాను వీనస్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అవార్డు అందుకున్నారు. సంస్థ ప్రతినిధులు పురస్కారంతోపాటు ప్రశంసపాత్రం అందజేసి సన్మానించారు. అవార్డు అందుకున్న వెంకటరమణారెడ్డిని ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ ,రిజిస్టర్ అల్వాల రవి , అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# రేవంత్ రెడ్డికి విద్యార్థులు అంటే ఎందుకు ఇంత భయం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యార్థులు అంటే ఎందుకంత భయం అని ప్రశ్నించారు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బి.ఆర్.ఎస్.వి అధ్యక్షులు వాడపల్లి నవీన్. శనివారం నల్గొండ జిల్లా దేవరకొండ పర్యటనకు విచ్చేస్తున్న రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకుంటారని మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు వాడపల్లి నవీన్ ను ఉదయం నాలుగు గంటలకు ఆయన ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థి నేత నవీన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి విద్యార్థులు అంటే ఎందుకు ఇంత భయం, పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని తెలంగాణలోని జిల్లాల పర్యటనకు వస్తున్నటువంటి రేవంత్ రెడ్డికి రానున్న రోజుల్లో విద్యార్థులు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే పడ్డాయని, విద్యార్థి లోకానికి ఇచ్చినటువంటి హామీలతో పాటు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని, లేకపోతే రానున్న రోజుల్లో తెలంగాణలో ఎక్కడ తిరగనియ్యమని వారు హెచ్చరించారు. ఈ అరెస్టులో యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కరం రవికుమార్ కూడా ఉన్నారు.

# వట్టిమర్తి వాసి నర్రా లవెందర్ రెడ్డికి డాక్టరేట్


చిట్యాల రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా లవెందర్ రెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. తెలుగు విభాగంలో ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే పర్యవేక్షణలో నల్గొండ జిల్లా రెడ్డి కుల సంప్రదాయాలు అధ్యయనం అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. ప్రస్తుతం ఆయన ఖైరతాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా వట్టిమర్తి ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు నర్రా శేఖర్ రెడ్డి, డాక్టర్ సాగర్ల సత్తయ్య, ప్రధానకార్యదర్శి బూరుగు రమేష్, దూదిగామ స్వామి, బూరుగు వెంకన్న, నర్రా రవీందర్ రెడ్డి, మునుగోటి స్వామి తదితరులు లవెందర్ రెడ్డిని అభినందించారు.

# గుర్తు.. గుర్తుంచుకోవాల్సిందే..

చిట్యాల రూరల్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :




రోజు రోజుకు ఎన్నికల నిర్వహణ విధానంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు బ్యాలెట్ పేపర్ ద్వారా మాత్రమే జరిగే ఎన్నికలు, కాలక్రమేణా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ విధానం మరింత పారదర్శకమైంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఈవీఎం) శ్రీకారం చుట్టిన తొలిదశలో పోటీచేస్తున్న అభ్యర్థి పేరు, గుర్తు మాత్రమే ఉండగా ప్రస్తుతం ఫొటో కూడా ముద్రిస్తుండటంతో ఓటర్లకు ఎంపికలు మరింత సులభమయ్యాయి. అయితే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం ఇప్పటికీ బ్యాలెట్ పేపర్ పద్ధతినే అనుసరిస్తున్నారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థి పేరు ఉండదు. తెలుగు వర్ణమాల ప్రకారం వరుస సంఖ్య... దీనికి ఎదురుగా సదరు అభ్యర్థికి కేటాయించిన గుర్తు ఉంటుంది. సర్పంచి, వార్డు సభ్యుల బ్యాలెట్లలో ఇదే విధంగా గుర్తులు మాత్రమే ఉంటాయి. అంటే పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు తెలిస్తే చాలనుకుంటే ఇబ్బందే. అందుకే సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తులను ఓటర్లు గుర్తుంచుకుంటేనే మీకు ఇష్టమైన వారికి ఓటు వేసే అవకాశం ఉంటుంది. అందుకే గుర్తును తప్పకుండా గుర్తుంచుకోవాల్సిందే.

## నేరాలు-దారుణాలు

# సీఎం సభకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

డిండి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



డిండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నేతలు శనివారం రోజున దేవరకొండలో జరిగే సీఎం బహిరంగ సభకు బయలు దేరారు. ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల్లో భాగంగా శనివారం రోజున దేవరకొండ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాప న కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు.

# ఈశ్వర చారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ సంతాపం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06** ప్రభుత్వం 42 బిసి లకు రిజర్వేషన్స్ కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించి కాలయాపన చేస్తు న్నందుకు ఆత్మహత్య కు పాల్పడిన ఈశ్వర చారి కుటుంబాన్ని ఆదుకోవాలని నల్లగొండ జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెందోట సోము ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 42 రిజర్వేషన్స్ అమలు చేయకపోవడం చేత సాయిఈశ్వర్ అనే 33ఏళ్ళ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వాలు ఆడుతున్న నాటకానికి ఒక సామాన్య బిసి బిడ్డ చనిపోవడం బాధాకరమని విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ అధ్యక్ష కార్యదర్శులు దాసోజ శ్రీనివాస్ పెందోట సోము అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈశ్వర చారి కుటుంబాన్ని ఆదుకుని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం సౌకర్యం కల్పించాలని కోరారు. బిసి బిల్లు అమలుకై చొరవ చూపాలని కోరారు. కేంద్రప్రభుత్వం వెంటనే బిల్లు అమలుకోసం పూనుకోవాలని కోరుతున్నాము. బి ఆర్ ఎస్ పార్టీ కూడా విమర్శలు మాని బిల్లు ఆమోదంకోసం వత్తిడి మాత్రమే కాకుండా అమలుకోసం కృషి చేయాలని కోరుతున్నాము. యువకుల భావి భవిష్యత్తును ఆత్మ హత్యలద్వారా నాశనం చేసుకోవద్దని కోరుతున్నాము. పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని సంస్థ తరపున విజ్ఞప్తి చేయుచున్నాము. ప్రభుత్వం వెంటనే స్పందించి సాయి ఈశ్వర్ కుటుంబాన్ని ఆదుకోవాలని, వారి పేదరికాన్ని దృష్టిలో పెట్టుకోని, ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్గొండ జిల్లా డిమాండ్ చేస్తుందని అన్నారు. అలాగే జిల్లా, మండల స్థాయిలలో తమ సానుభూతి, నీరసనలను, శ్రద్ధాంజలి తెలపాలని కోరారు.

# భవిష్యత్తులో ఏ ఐలో అపారమైన అవకాశాలు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06** కృత్రిమ మేధ పై ఎంజీ యు కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కృత్రిమ మేధ పై ఆచార్య ఎల్ సాయి కుమార్ ప్రసంగించారు. ఏఐ లో అవకాశాలు అపారమని, విద్యార్థులు ఈ నవ కృత్రిమ మేధ శకాన్ని వినియోగించుకుని తొలి తరం నిష్ణాతులుగా రూపొందాలని సించించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి డా ఎం జయంతి పాల్గొన్నారు.

# కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద

**కోదాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

పట్టణంలో నిర్మితమవుతున్న కోర్టు నిర్మాణ పనులు వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా జడ్జి పి. లక్ష్మి శారద అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. శనివారం కోదాడ కోర్టు పరిశీలనకు వచ్చిన ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద,మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.రాధాకృష్ణ చౌహాన్ లు కోర్టు హాల్స్,సెక్షన్ల, నూతన కోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కోదాడ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారుల కోసం పనిచేస్తున్నారని,ఇరుకైన గదుల్లో కోర్టుల నిర్వహణ చాలా ఇబ్బందులతో కూడుకుని వుంటుదన్నారు. అందుకోసం నూతన భవన



నిర్మాణ పనులు వేగవంతం చేసి, తక్కువ సమయంలో భవనాన్ని అందుబాటులో కి తీసుకురావాలన్నారు. అప్పటివరకు చిన్నచిన్న రిపేర్లు చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.బిల్డింగ్ నిర్మాణం కోసం జిల్లా కోర్టు వైపు నుంచి ఒక బిల్డింగ్ కమిటీ వేసి పనుల పర్యవేక్షణ చూస్తామన్నారు.పి.పి.లకు ఒక రూమ్,కక్షిదారులు నిలబడేందుకు నీడ కోసం ఒక షెడ్ కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. కోదాడ కు జిల్లా అదనపు న్యాయస్థానం ఇవ్వాలని,మోతె మండలంను కోదాడ జురిడిక్షన్ లో కలపాలని,4 కోర్టులకు సరిపడా స్టాఫ్ ను కేటాయించాలని బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షత న జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్,జూనియర్ సివిల్ జడ్జి లు కె.భవ్య, ఉమర్,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, ఎసుేస్సన్, నవీన్,చలం,ధనలక్ష్మి, రమేష్, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి,మేకల వెంకటరావు, దేవబత్తిని నాగార్జున రావు,పాలేటి నాగేశ్వరరావు, గట్ల నర్సింహారావు, కొండల్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య, సాధు శరత్ బాబు,వి రంగారావు, నాళం రాజయ్య, ఆర్ అండ్ బి అధికారులు పవన్,సత్యనారాయణ, కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావు,రాజు,పాషా,సంతోష్,రవీందర్ కోర్టు సూపరిండెండ్స్ సంజయ్, ఇ.సౌమ్య,కె.రజని, సోహెల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో మూడు గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవం

**నడిగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

మండలంలోని బృందావనపురం, చాకిరాల, శ్రీరంగాపురం గ్రామపంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బృందావనపురం సర్పంచ్ గా కంభం పాటి సరిత ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శనివారము సర్పంచ్ గా నామినేషన్లు వేసిన వారు ఉపసంహరించుకోవడంతో సరిత ఒక్కరే పోటీలో ఉండటంతో ఏకగ్రీవమైనది. అదేవిధంగా వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. సిపిఐ, కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీల నాయకులు ఒక ఏకాభిప్రాయానికి రావడంతో ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమయింది. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ ఏకగ్రీవం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయా పార్టీల నాయకులు సంబరాలు చేసుకున్నారు. చాకిరాల గ్రామ సర్పంచ్ గా చిర్ర రమ్య నాగేంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్ని పార్టీల నాయకులు వేసిన నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో రమ్య ఎన్నిక ఏకగ్రీవమైంది. గ్రామంలో 8 వార్డులు ఉండగా రెండు వార్డులు ఏకగ్రీవం కాగా ఆరు వార్డుల్లో అభ్యర్థులు పోటీలో నిలిచారు. శ్రీరంగాపురం గ్రామ సర్పంచ్ గా పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వివిధ పార్టీల నాయకులు నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఆమె ఒక్కరే పోటీలో నిలవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 8 వార్డుల గాను ఒక వార్డు ఏకగ్రీవం కాగా మిగిలిన ఏడు వార్డుల్లో అభ్యర్థులు పోటీలో నిలిచారు. మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండగా మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 13 పంచాయతీలకు ఈనెల 14న పోలింగ్ జరగనుంది.

## ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సిందే

**నడిగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు 45 శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారు ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. కానీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారికి ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పించకపోవడంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయక తప్పదు. వయసు మీరిన వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పవు. ఇబ్బందులు తీరుతాయని ఆశించినప్పటికీ ఇప్పటివరకు ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేయక తప్పదు. క్యూలో నిలబడి ఓటు వేయలేని పరిస్థితి ఉన్నందు న వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి నుండి ఓటు వేసే అవకాశం కల్పించాలని పలువురు కోరుతున్నారు. వారు పోలింగ్ కేంద్రాలకు రాకపోతే ఓటింగ్ శాతం తగ్గిపోతుంది. తద్వారా పోటీ చేసే అభ్యర్థులకు నష్టం వాటిల్లుతుంది. శాసనసభ ఎన్నికల్లో ఇంటి నుండి ఓటు వేసే అవకాశం కల్పించినట్లుగానే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.

**. కోదాడ ప్రభాతవార్త, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో పార్టీ నాయకులతో కలిసి ఆమె అంబేద్కర్ ఆమెవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారత పౌరులకు



అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగానే బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం నేడు అమలు చేస్తుందని, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కాంపాటి శ్రీను, కందుల కోటేశ్వరరావు, చింతాబాబు మాదిగ, గంధం యాదగిరి, పంది తిరపయ్య, బషీర్,పిడతల శ్రీను, గంధం పాండు, గుండపంగు రమేష్, పుల్లయ్య, శేషు, పాలూరి సత్యనారాయణ, చౌడం హనుమంతరావు, బాజాన్, జనార్దన్, అశోక్, లక్ష్మీనారాయణ, అలీ భాయ్, రహీం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఓటు గుర్తులు ఖరారు

**మునగాల ,డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

మునగాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నిక పోటీ లో నిలుచున్న సర్పంచ్ వార్డు సభ్యుల గుర్తులు ఖరారు అయినట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 22 గ్రామ పంచాయతీల కు ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేసి నామినేషన్లు దాఖలు చేయగా శనివారం దాఖలు చేసుకున్న అభ్యర్థులు కొంతమందిఉపసంహరించుకున్నట్లు తెలిపారు. దీంతో పోటీ బరిలో ఉన్న అభ్యర్థులకు వారి పేర్ల ఆధారంగా గుర్తులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పోటీ నెలకొన్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు మండల ప్రజల సహకరించాలని ఆయన కోరారు.

## ముగిసిన ఉపసంహరణలు రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం.

**కోదాడ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

రెండవ దశ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కోదాడ





నియోజకవర్గంలోని అన్ని మండలాలలో శనివారం నామినేషన్ల ఉపసంహరణ పూర్తి అయింది. కోదాడ మండల పరిధిలో 16 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో చిమ్మిరియాల, కూచిపూడి గ్రామాలలో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. చిమిరియాల సర్పంచ్ గా కొత్త గురవయ్య, కూచిపూడి సర్పంచ్ గా కాసాని సంధ్యారాణిలు ఎన్నికైనట్లు తెలిపారు. చిమిరియాల గ్రామపంచాయతీలోని 10 వార్డులు, కూచిపూడి గ్రామపంచాయతీలోని 10 వార్డులు సైతం ఏకగ్రీవమైనట్లు వారు తెలిపారు. మండలంలో అత్యధికంగా గుడిబండ గ్రామపంచాయతీకి సర్పంచ్ పదవికి 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కాపుగల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా దొంతగాని అప్పారావు, బాలేకపోయిన లింగారావు లు, కూచిపూడి తండా సర్పంచ్ అభ్యర్థులుగా బాదావత్ మోతిలాల్, బాదావత్ హాజీలు, రెడ్లకుంట సర్పంచ్ అభ్యర్థులుగా పోలంపల్లి కుటుంబరావు, పోలంపల్లి మస్తాన్, గోపాల్ రావు లు, నల్లబండగూడెం సర్పంచ్ అభ్యర్థులుగా అలస కాని భవాని, ఎరమాల క్రాంతి లు, మంగలి తండా సర్పంచి అభ్యర్థులుగా రమావత్ జబ్బర్, ధరావత్ బాబ్జీ లు, దొరకుంట సర్పంచ్ అభ్యర్థులుగా పాలకి సురేష్, చౌడా వెంకటరామయ్య, షేక్ తత్తున్నం, రెడ్డబోయిన జ్ఞానేశ్వర్రావు లు, తొగర్రాయి సర్పంచ్ అభ్యర్థులుగా లిక్కి గురవమ్మ, బాల న్జి ఉమా లు, అడ్లూరు సర్పంచ్ అభ్యర్థులుగా గువ్వల శిరీష, పింగళి రమ లు, అల్వాలపురం సర్పంచ్ అభ్యర్థులుగా పోతురాజు సత్యనారాయణ, మీసాల శోభారాణి లు ఎన్నికల బరిలో నిలిచారు ఉపసంహరణ రానంతరం ఎన్నికల అధికారులు పోటీలో ఉన్న సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**నడిగూడెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఎమ్మార్పీఎస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రాసి తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతిపై పూర్తి విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దున్న వంశీ, నమ్రుత్, చందు, యశ్వంత్, సంపత్, రోహిత్, గోపి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసు లో ముగ్గురు వ్యక్తులను రిమాండ్

**మునగాల ,డిసెంబర్ 6 , ప్రభాతవార్త :**

హత్యాయత్నం కేసులో ముగ్గురు వ్యక్తులను రిమాండ్ చేసినట్లు సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గతం లో ప్రాన్సరీ నోటు తాలూకా పైసలు ఇచ్చే విషయమై కోర్టు కేసులో ఉండటంతో మనసులో పెట్టుకొని మండల పరిధిలోని తాడ్వాయి కి చెందిన లోడంగి వెంకయ్య ను హత మార్చాలని నవీన్ రెడ్డి ప్లాన్ వేసుకున్నాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కేసుని దర్యాప్తు చేయగా నేర నిరూపణ కావడంతో హతమార్చడానికి ప్లాన్ వేసిన కుప్పి రెడ్డి నవీన్ రెడ్డి అందుకు సహకరించిన తాడ్వాయి గ్రామానికి చెందిన కోట అంజి ఆంజనేయులు , మునగాల కి చెందిన గోవర్ధన చారి గోపి లను అదుపులోకి తీసుకొని కోర్టు రిమాండ్ చేసినట్లు వారు తెలిపారు.

## ఘనంగా.. డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 6**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ని షెడ్యూల్ కులాల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వీరు హిల్ కాలనీ బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని భారత రాజ్యాంగ నిర్మాతకు పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో నేడు ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన కోనసాగుతుందంటే దానికి బిఆర్ అంబేద్కర్ రచించిన రాజా్ౕయంగమేనని నేటితరం యువకులు, రాజకీయ నాయకులు ఆయన ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీనివాస్, అలిపిరి శ్రీనివాస్, పి. బాబురావు గుంటి కోటేశ్వరరావు, రవీంద్ర భూపతి, వై విజయ్, ఎం.న రేందర్, బత్తుల ప్రకాష్, చిరు నాగార్జున,వీరబాబు, నకుల్రావు, బద్రి, నక్క కిషోర్ పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ కి దరఖాస్తు చేసుకోండి

**త్రిపురారం, డిసెంబర్ 6. ప్రభాతవార్త:.**

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించనున్న ఉద్యోగులు ఈనెల 14న జరగనున్న పోలింగ్ లో ప్రత్యక్షంగా పాల్గొన ని వివిధ శాఖల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకునే ఉద్యోగస్తులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్సులో ఈ నెల 13 లోగా తమ పోస్టల్ బ్యాలెట్ ని వేసుకోవచ్చన్నారు. ఆమె వెంట ఏఎస్ఓ దీపా రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, ఆరిఫా తదితరులున్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నామలింగయ్య ఆధ్వర్యంలో హాలియా బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాల సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా నాయకులు నామ లింగయ్య,మోటమర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాసే సమయంలో ముందు ఆలోచనతో దేశంలో ఉన్న దళిత బహుజనులకు చట్టపరమైన సర్వ హక్కులు రాజ్యాంగంలో కల్పించి జీవితాలలో వెలుగులు నింపిన మహానీయుడు అంబేద్కర్ . విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడం వలన అభివృద్ధిలో ముందుకు కొనసాగుతున్నారు. మాజీ ఎంపీటీసీ జిల్లా నాయకులు జంగయ్య మాట్లాడుతూ అగ్రకులాల రాజకీయ పాలకులు తమ స్వార్థ ఓట్ బ్యాంకు రాజకీయాల కోసం దళితులకు రాజ్యాంగం హక్కులను కాలరాస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకురావాలని కుట్ర చేస్తున్నారు. భారతదేశ ప్రజలు కుల మత వర్గ భేదాలు సృష్టించి వాళ్ల మధ్య ఐక్యత లేకుండా చేస్తున్నారు, దళిత బహుజనులు కలిసి ఉంటే రాజాధికారం దిశగా పైనిస్తారని అగ్రకుల రాజకీయ నాయకులు రాజకీయ కుట్రలు చేసి దళిత బహుజనులను విడదీసి వారి రాజకీయ బానిసలుగా మలుచుక ొంటున్నారు. రాజకీయ బానిసత్వం నుంచి విముక్తులమౌతూ మన రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుట కొరకు పోరాటాలకు సిద్ధం కావాలని అంబేద్కర్ వారసులైన దళిత బహుజనులకు జై భీమ్ లతో మాలల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో హాలియా మండల యూత్ నాయకులు మో టమారి సురేందర్,, సమతాదళ్ సంఘ సభ్యుడు జానయ్య, జిల్లా నాయకులు నీరుడు ఇంద్రయ్య, హాలియా ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు బుచ్చయ్య, నువ్వా వినోద్,ఎన్ వెంకటయ్య, నామ సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సాయి ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుంది

**బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంది.**
**తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దు**
**టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

*భువనగిరి రూరల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త*

:బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సాయి ఈశ్వరా చారి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమనీ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుందని అందులో అనుమానం పడాల్సి న అవసరం లేదని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని తిరిగు ప్రయాణంలో భువనగిరి పట్టణ ప్రాంతంలోని వివేరా హోటల్లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా స్వర్ణకార సంఘం, విశ్వ బ్రాహ్మణ సంఘం, సభ్యులు ఈశ్వరాచారి మృతిపై ర్యాలీ నిర్వహించి అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పిస్తూ ఆర్థిక సాయం అందజేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ చారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని తొందరపడి యువకులు బిసి రిజర్వేషన్ల విషయంలో ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో ఉన్నదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని బిసి సోదరులు గుర్తించాలని అన్నారు. బీసీలకు న్యాయం చేయడంలో నూటికి నూరు శాతం శక్తివంచలేకుండా కృషి చేస్తూ, రాజకీయ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు సాయి ఈశ్వర చారి మృతి పట్ల విశ్వకర్మలు ఎటువంటి ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ఆయన కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా స్వర్ణకార సంఘ వినతి పత్రం అందజేసిన వారిలోఅధ్యక్షులు కొండపర్తి బాలా చారి, ఉపాధ్యక్షులు సొల్లేటి గోవర్ధనాచారి, జిల్లా ఐక్య సంఘం అధ్యక్షులు దేవర కొండ నరసింహాచారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటికాల దేవేంద్రాచారి, ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాసాచారి, కోశాధికారి మునిగంటి సాయికాంత్, కీసర శ్రీకాంత్, చిట్లోజు వెంకట్ నారాయణ, తంగేళ్లపల్లి గిరిధరాచారి, విశ్వకర్మ,నామోజు రాజు, సురేష్ చారి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయనను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**భువనగిరి రూరల్ 6 ప్రభాతవార్త**

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఆయన విగ్రహానికి అన్ని పార్టీల ముఖ్య నాయకులు, పలు సంఘాల నాయకులు, పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి గడించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ పాటు పడ్డారని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. సమ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ తినలేని కృషి చేశారని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కొరకు పని చేయాల్సి న అవసరం ఉందని కోరారు.






## పోలుమల్ల గ్రామంలో పోలీస్ కవాతు

**మద్దిరాల/ డిసెంబర్ 6:ప్రభాత వార్త**



:ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ, ప్రజలకు భద్రత లో భాగంగా ఎన్నికల నియమావళి అమలు సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్ ఐ వీరన్న అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని పోలుమాళ్ళ గ్రామంలో పోలీసుల అధ్వర్యంలో పోలీస్ కవాతు, మార్చిఫాస్ట్ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు కవాతు నిర్వహించామని, పౌరులు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడం కోసం పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు కూడా గొడవలు తగాదాలు పెట్టుకోవద్దని ఒకరిపై ఒకరు దాడులు చేసుకోకూడదని హెచ్చరించారు. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని డీజేలు బాణాసంచా ఉపయోగించకూడదని కోరారు. ఎన్నికల రోజున ఓటర్లు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి, పోలింగ్ కేంద్రాల వద్ద వరుసలో నిలబడాలి ఉద్దేశ్యపూర్వకంగా ఎవ్వరినీ కూడా కించపరచడం చేయవద్దు, పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం నిర్వహించవద్దు అని కోరారు. కార్యక్రమంలో సర్కిల్ ఎస్సైలు క్రాంతి, నాగరాజు, తుంగతుర్తి సర్కిల్ సిబ్బంది ఉన్నారు

## గుండె పోటుతో హోమ్ గార్డ్ మృతి

**మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త మిర్యాలగూడ**

టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో హోమ్ గార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్న కారంపూడి నాగేందర్(46) శనివారం తెల్లవాం ఝజామున గుండె పోటుతో మరణించాడు. మృతునికి భార్య కుమార్తె ఉన్నారు. హోమ్ గార్డ్ ఆవిర్భవ దినోత్సవం నాడే విధుల్లో ఉన్న నాగేందర్ గుండె పోటుకు గురై మరణించటం పట్ల తోటి హోమ్ గార్డ్స్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. పోలీసు సంక్షేమ సంఘం తరఫున హెడ్ కానిస్టేబుల్ రాంబాబు హాజరై నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మిర్యాలగూడ హోంగార్డుల డివిజన్ అధ్యక్షులు కోడి రెక్క కిరణ్ కుమార్, వనం వెంకటేశ్వర్లు,సాయి రెడ్డి కొండల్, మధు తదితరులు సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియలకు నగదు అందజేశారు.



## నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

**బీబీనగర్, డిసెంబర్ 6 ప్రమాతవార్త:**

స్థానిక ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇప్పటివరకు నలుగురు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పల్లెగూడెం అప్పారెడ్డి బలరాం రెడ్డి, రాముని గుండ్ల తండా బానోత్ గోపీనాయక్, ఎర్రబెట్టి తండా సరోజ చందు నాయక్, రావి పహాడ్ తండా భానోత్ శంకర్ నాయక్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో 34 గ్రామపంచాయతీలో గాను నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా 30 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి.

# గ్రామపంచాయతీ ఎలక్షన్ ట్రైనింగ్ సమావేశం

**చండూరు, 6డిసెంబర్, ప్రభాతవార్త:**

చండూరు మండలంలో జరిగే గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ట్రైనింగ్ సమావేశాన్ని శనివారం ఉడతలపెల్లి గ్రామంలోని విజిల్ ఫంక్షన్ హాల్‌లో ఆర్వో, పిఓ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీదేవి హాజరై మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే మొదటివిడత గ్రామపంచాయతీ ఎలక్షన్‌లోభాగంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను, వారియొక్క ఆధార్‌కార్డులు, ఓటర్ కార్డులను జాగ్రత్తగా పరిశీలించి ,ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకొని, ఓట్లు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి. యాదగిరి, ఎంఈవో సుధాకర్‌రెడ్డి, ఎంపివో సందీప్, మాస్టర్ ట్రైనర్స్ ఎం. వెంకటేశ్వర్లు, ప్రసాద్, జోనల్ ఆఫీసర్స్, టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్





**రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త**

ఎన్నికలను పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం రాజాపేట మండల కేంద్రంలోని రెండు ఉన్నత పాఠశాలలో దాదాపు 250 మంది ఉపాధ్యాయులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి, మండల అభివృద్ధి అధికారి నాగవేణి, మండల రెవెన్యూ అధికారి ఇంద్రకర్ అనిత, మండల విద్యాధికారి చందా రమేష్, ప్రధానోపాధ్యాయులు, మండల పర్యవేక్షకులు మండల సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది.

## అవకాశం ఇవ్వండి సేవ చేస్తా: సిద్దులు

**మోటకొండూర్, డిసెంబర్ 06, ప్రభాత వార్త:**



మండలంలోని మాటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నట్లు మాటూరు గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని జెన్నె సిద్దులు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మాటూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామ ప్రజలకు వెన్నంటి ఉండి గ్రామ ప్రజలకు సేవచేయడానికి, గ్రామాన్ని అభివృద్ధి చేయ డానికి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు .

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు సిఐ చరమంద రాజు



**హుజూర్ నగర్ క్రైమ్ ,డిసెంబర్ 06 ,ప్రభాతవార్త :**

గ్రామ పంచాయితీ ఎన్నికల నేపద్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న, గ్రామాల్లో సమస్యలను సృష్టిస్తున్న కొందరిని శనివారం స్థానిక తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి 2లక్షల రూపాయల పూచికత్తు పై బైండ్‌ఓవర్ చేశారు. ఈ సంధర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలని శాంతి భద్రతలకు విఘాతము కల్పిస్తూ ఎన్నికలు సజావుగా జరగకుండా అడ్డుకొనే వారి పై కఠిన చర్యలు తీసుకొనున్నట్లు చెప్పారు. శ్రీనివాసపురం, గోపాలపురం, మర్రిగూడెం గ్రామాలకు సంభందించిన 7 గురు తహసీల్దార్ ఎదుట హాజరు అయిన వారిలో ఉన్నారు . కార్యక్రమమలో ఎస్ ఐ బండి మోహన్ బాబు ఉన్నారు.

## ఆగిఉన్న ట్రాక్టర్ ను బైక్ డీకొట్టి వ్యక్తి కి గాయాలు





**హుజూర్‌నగర్ క్రైమ్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

రోడ్డు పై ఆగి ఉన్న ట్రాక్టర్ ను బైక్ డీకొట్టిన ఘటనలో వాహనదారుడికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈ అయిన ప్రమాదం శనివారం సాయంత్రం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన చింతిర్యాల సుధాకర్ తన వ్యక్తిగత పనిమీద హుజూర్‌నగర్ కు వచ్చి వెళుతున్నాడు. ఈక్రమంలో పట్టణ శివారులోని పెట్రోల్‌బంకు సమీపంలో సాంకేతిక సమస్యతో ఓ ట్రాక్టర్ ఆగిఉంది. ట్రాక్టర్ కు సంబందించిన వారు ఎటువంటి హెచ్చరికలు ఏర్పాటు చేయకపోవటంతో చీకట్లో ట్రాక్టర్ సరిగా కనిపించక వెనుకనుండి బలంగా డీకొట్టాడు. ఈ ఘటనలో సుధాకర్ కు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన వాహనదారులు 108 కి సమాచారమిచ్చి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎటువంటి సిగ్నల్స్ ఏర్పాటు చేయకుండా నడిరోడ్డు పై ట్రాక్టర్ ను నిరక్ష్యంగా నిలపడమ్ వల్లనే ప్రమాదం జరిగి తన ఎడమకాలు కి , ఎడమ చేయికి ఫ్రాక్చర్ అయినట్లు సుధాకర్ వాపోయాడు .

## పౌరులు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో ఉన్న తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎన్నికల నియమాలు పట్ల పోలీ సులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా శనివారం నాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి సిబ్బందితో కలిసి మండల పరిధిలోని జలాల్ పురం, రాఘవపురం, కోక్యాతండా గ్రామాల్లో ప్రజలకు ఎన్నికల నియమావళి పట్ల ఎన్నికల ప్రాముఖ్యత పట్ల ఓటు ఆవశ్యకత పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని సిఐ అన్నారు. ఎప్పుడో ఒకసారి వచ్చి పోయే ఎన్నికల కోసం గ్రామాల్లో గొడవలు పడవద్దని అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. ఎన్నికల సందర్భంగా కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బైండోవర్ చేయడం పోలీస్ స్టేషన్ కు పిలిచి కౌన్సిలింగ్ చేయడం లాంటివి ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలికి లోబడి నడుచుకోవాలని. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు సమయానుకూలంగా ప్రచారం చేసుకోవాలని ప్రచార సమయంలో ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శల చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా పై నిరంతర నిగా ఉన్నదని సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు ఇతరుల మనోభావాలు కించపరిచే విధంగా సమాచారం ప్రచారం చేస్తే అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.




## కాంగ్రెస్‌పార్టీ బంగారిగడ్డ గ్రామశాఖ అధ్యక్షునిగా ప్రభాకర్


**చండూరు రూరల్, 6డిసెంబర్, ప్రభాతవార్త:**



చండూరు మండలంలోగల బంగారిగడ్డ గ్రామానికి చెందిన బొడ్డు ప్రభాకర్‌ను శనివారం బంగారిగడ్డ గ్రామ కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా నియమించినట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సర్పంచ్ ఎన్నికలలో పార్టీ నియమించిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్‌పార్టీకి నష్టం చేకూర్చే వ్యక్తులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచనమేరకు పార్టీనుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పార్టీ నాయకత్వం నియమించిన ప్రకారం అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.

## ప్రజా పంపిణీలో అక్రమాలపై ఉక్కుపాదం... ...మాచన రఘునందన్

**చండూరు, 6డిసెంబర్, ప్రభాతవార్త:**



ప్రజా పంపిణీ ప్రతిష్టాత్మకమైనదని ,దానిని ప్రహసనం చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం ఖాయమని పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. శనివారం ఆయన చండూరు పట్టణంలోగల పౌరసరఫరాల గిడ్డంగిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిటి రఘునందన్ రేషన్‌బియ్యం రవాణా చేసే లారీలకు జిపిఎస్ వ్యవస్థ ఉందా లేదా అని ప్రశ్నించారు. గోదాంలో ఉన్న సిసి కెమెరాలు పని చేయకపోవడంతో ఎప్పటినుండి పని చేయడంలేదని ఆరా తీశారు. సాధ్యమైనంత త్వరగా రేషన్ దుకాణాలకు రేషన్ సరఫరా చేయాలని నిర్వాహకులకు సూచించారు. గిడ్డంగిలో ఉన్న నిల్వలను పరిశీలించారు. గోదాం ఇన్చార్జ్‌కాకుండా కంప్యూటర్ ఆపరేటర్ చేసే వ్యక్తులు పని నిర్వహించడంపట్ల రఘునందన్ అసహనం వ్యక్తం చేశారు. ఆయన స్వయంగా లారీలో జిపిఎస్‌ను తనిఖీ చేశారు.

## రేషన్ డీలర్లు బాధ్యతతో మెలగాలి...

**చండూరు రూరల్, 6డిసెంబర్, ప్రభాతవార్త:**



రేషన్ డీలర్లు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజా పంపిణీలో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు.

శనివారం చండూరు మండలంలోగల బంగారిగడ్డ గ్రామంలో రేషన్‌షాపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ప్రజాపంపిణీ వ్యవస్థలో జరుగుతున్న పలు అక్రమాలు అటు డీలర్లపై, ఇటు గిడ్డంకుల నిర్వహణపై అనుమానాలు కలిగేలా ఉండటంతో రేషన్ దుకాణాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొందరు డీలర్లు ఇష్టానుసారంగా రేషన్ దుకాణాలను నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయని, అటువంటివారిపై కేసులు నమోదు చేయడం ఖాయమని రఘునందన్ హెచ్చరించారు.

# విద్యుత్, విత్తనాల బిల్లులను వ్యతిరేకించండి

## అంబటి చిరంజీవి అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



**నకిరేకల్ .ప్రభాతవార్త. డిసెంబర్ 06** నకిరేకల్ మండలం నోముల గ్రామంలో జరిగిన ఏ.ఐ.కే.ఎం.ఎస్ .ముఖ్యుల సమావేశంలో పాల్గొన్న మాట్లాడుతూ శీరీలీ జాతీయ సమన్వయ కమిటీ పిలుపులో భాగంగా డిసెంబర్ 8, 2025న భారతదేశం అంతటా గ్రామాలలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తనాల బిల్లు 2025, విద్యుత్ బిల్లు 2025 కాపీలను దగ్ధం చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు రైతు పోరాటాలను తీవ్రతరం చేయాలని , చిన్న రైతులను తొలగించి, భారతదేశ విత్తన సార్వభౌమత్వాన్ని కొన్ని బహుళజాతి , దేశీయ గుత్తాధిపతులకు అప్పగించాలనే ళిళీళీతీరిశి యొక్క పెద్ద రాజకీయ ప్రాజెక్టులో విత్తన బిల్లు భాగం అని అన్నారు. రైతుల హక్కులను, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడం ద్వారా గుత్తాధిపతులు విత్తనాలను దోపిడీ చేసే ధరలను సులభతరం చేయడం ద్వారా రైతులను పిండడం, దోచుకోవడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయని అన్నారు.విత్తనాల బిల్లు 2025 ముసాయిదా భారతదేశ నియంత్రణ నిర్మాణాన్ని శిశిజునీళి (మొక్క రకాలు , రైతుల హక్కులు రక్షణ) చట్టం 2001 దితీదీ (జీవ వైవిధ్యంపై సమావేశం) కింద భారతదేశం యొక్క అంతర్జాతీయ నిబద్ధతలకు భిన్నంగా చేస్తుందన్నారు. విత్తన రంగంలో సమతుల్యతను పెద్ద కార్పొరేట్ లకు అనుకూలంగా మారుస్తుందన్నారు. 2025 ముసాయిదా విద్యుత్ బిల్లు భారత విద్యుత్ వ్యవస్థను పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ, వాణిజ్యీకరణ , కేంద్రీకరణ కోసం రూపొందించబడిందని తెలిపారు. ఇది అమలు చేస్తే దశాబ్దాలుగా నిర్మించిన సమగ్ర , సామాజికంగా నడిచే విద్యుత్ చట్రాన్ని కూల్చివేసి, విద్యుత్ పంపిణీ ఉత్పత్తి యొక్క అత్యంత లాభదాయక విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తుందని ప్రభుత్వ రంగం నష్టాలు , సామాజిక బాధ్యతలను భరించవలసి ఉంటుందని అన్నారు. క్రాస్ సబ్సిడీలను తొలగించడం వల్ల పేద , గ్రామీణ కుటుంబాలకు విద్యుత్ సుంకాలు పెరుగుతాయని, అసమానత పెరుగుతుందని , రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందని. కార్పొరేట్ ప్రయోజనాలతో నడిచే ఈ చర్య ప్రజలకు, రైతుకు , కార్మికులకు వ్యతిరేకం అని అన్నారు. ముసాయిదా విద్యుత్ బిల్లును రద్దు చేసే వరకు ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించేందుకు నిర్ణయించడానికి ఎస్ కె యం విద్యుత్ కార్మికుల సంఘాలతో సమన్వయ సమావేశాలను నిర్వహిస్తుందని అన్నారుభారతదేశంలో వ్యవసాయ సంక్షోభం తీవ్రమవుతున్న సమయంలో ళిళీళీతీరిశి నేతృత్వంలోని విదీతి ప్రభుత్వం ఈ అత్యంత కార్పొరేట్ అనుకూల బిల్లులను తీసుకువస్తోందని పేర్కొంన్నారు. వ్యవసాయంపై పెరుగుతున్న కార్పొరేట్ నియంత్రణ వ్యవసాయ సంక్షోభం , వ్యవసాయ ఆత్మహత్యలను తీవ్రతరం చేస్తుందని అనేక శాస్త్రీయ అధ్యయనాలు నిర్ధారించాయిని ఆరోపించారు.ఈకార్యక్రమంలో ఏ ఐ కె యం యస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి, రావుల లింగయ్యా, బొమ్మిడి నగేష్, కుంచం వెంకన్న, అంబటి నర్సయ్యా, పజ్జురు ఉపేంద్ర, తాలుక వెంకన్న, కల్లూరి అయోధ్య,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు

**చిట్యాల, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగ పలువురు నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు. స్థానిక కనకదుర్గ దేవాలయం కూడలి లోపల అంబేద్కర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల అశోక్, పోకల యేసు రత్నం, జంపాల వెంకన్న, పోషబోయిన నరసింహ, ఫరీద్, చిత్రగంటి నాగరాజు, నూనె శ్రీకాంత్, దాసరి వెంకన్న, రుద్రారపు లింగస్వామి, జిట్ట శ్రీకాంత్, కాటమయ్య, హరి, అప్సర్ తదితరులున్నారు.ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రసాని గోపాల్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు నోముల పురుషోత్తం మాదిగ, మేడి అర్జున్ మాదిగ, కావలి కృష్ణ మాదిగ, గ్యార శేఖర్ మాదిగ, అంబాల నవీన్ మాదిగ, గంగాపురం గణేష్, బద్రి నరేష్, జిట్టా స్వామి తదితరులు ఉన్నారు.వ్యవసాయ మార్కెట్ దుకాణాల సముదాయం వద్ద డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రదీప్ రెడ్డి, గ్యార శేఖర్, దాసరి నరసింహ, బూరుగు వెంకన్న, అమరోజు గోవర్ధన్, శ్రీహరి, కిత్వాల్ సింగ్, సైదులు తదితరులు ఉన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06**




స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన నార్కెట్పల్లి మండలంలో నిర్వహించ నున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా అభ్యర్థులు వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు ప్రజలు సహకరించాలని కోరారు నార్కట్పల్లి ఎస్సై డి క్రాంతి కుమార్. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించి పోలీసులకు సహ కరించాలని ఎక్కడ ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ఎలక్షన్ సెంటర్లకు వంద మీటర్ల దూరంలో ఉండాలి, ఈ ఐదు రోజులలో మద్యం, డబ్బులు పంచినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని ఎన్నికలు శాశ్వతం కాదు కాబట్టి ప్రతి ఒక్కరు సోదర భావంతో కలిసిమెలిసి ఉండి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఓట్ల కోసం ఎవరిని బెదిరించకూడదని అన్నారు. ఎక్కడైనా నాయకులు మద్యం డబ్బు పంపిణీ చేస్తున్నట్లయినా లేదా ఓటర్లను బెదిరిస్తున్నట్టుగాని చూస్తే ప్రజలు తమకు సమాచారం అందించాలని తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి ఎమ్మెల్యే

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06**



గ్రామ అభివృద్ధిని కాక్షించే ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున వారికి వారి నిర్ణయానికి పూర్తి న్యాయం చేసేందుకు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం. మండలంలోని దాసరిగుడం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పుల వెంకటరెడ్డి,ఉపసర్పంచ్ జ్యోతి లను శనివారం ఆయన ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎటువంటి సహాయం కావాలన్నా ప్రభుత్వం ద్వారా సహకరిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఒకే విధంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వార్డు సభ్యులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ఘనంగా సామాజిక సమరసత దివాస్

**చిట్యాల, డిసెంబర్ 6, ప్రభాతవార్త**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం సామాజిక సమరసత దినోత్సవం ఏబీవీపీ చిట్యాల శాఖలు నిర్వహించారు. విద్యార్థి పరిషత్ నాయకులు మాట్లాడుతూ,అంబేద్కర్ 1700 సంవత్సరాలుగా అస్పృశ్యత వల్ల అవమానాలకు గురవుతున్న హిందువుల సమానత్వం కోసం అంబేద్కర్ జన జాగరణ ఉద్యమం చేశారని అన్నారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శిచిల్ల యశ్వంత్, శశికాంత్, తరుణ్, పనింద్ర, శ్యామ్, ముజాయిద్దీన్, సాయి గణేష్,గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నార్కట్పల్లి మండలానికి కేటాయించబడిన స్టేజ్ 2 ఆర్వోలు, ప్రిసైడింగ్ అధికారులకు, సంబంధిత సిబ్బందికి శనివారం నార్కట్పల్లి మండల కేంద్రంలోని శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు నార్కెట్పల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, బ్యాలెట్ బాక్స్ సీలింగ్, సంబంధిత అన్ని వివరాలను అధికారులకు వివరించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ఆర్ టి సి ఉద్యోగులకు మొబైల్ ఎక్స్రే మిషన్ తో పరీక్షలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 06**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నార్కెట్పల్లి నందు ఆర్టీసీ ఉద్యోగులు, ఎల్లారెడ్డిగూడెం, ఏపీ లింగోటం,నార్కెట్పల్లి గ్రామాలలో గల వల్లరబుల్ పాపు లేషన్ కు మొబైల్ ఎక్స్రే మిషన్తో పరీక్షలు నిర్వహించి మందులని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ కుమార్, ఎన్. టి. ఈ.పి. సిబ్బంది అజయ్ కుమార్,సైదులు, పర్యవేక్షకులుచంద్రకళ,వెంకటమ్మ,ఆరోగ్య సిబ్బంది, అశాలు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణంలో పెద్ద ఎత్తున బీసీల ధర్నా

**సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్, బిజెపి పార్టీలే కారణం**

**ఇది ముమ్మాటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన హత్యనే**



**నల్గొండ టౌన్ డిసెంబర్ 06, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా సాయి ఈశ్వర్ స్వామి ఆత్మహత్యకు కారణమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా శనివారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి గ్రామ, మండల కేంద్రంలో వివిధ రూపాలలో నిరస నకార్యక్రమాలు చేయడం జరిగింది. నల్లగొం డజిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్స్ సెంటర్ లో బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాసోజు విశ్వనాథం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి విగ్రహం దగ్గర బీసీ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, విశ్వ బ్రాహ్మణ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి, పట్టణ అధ్యక్షుడు చొల్లేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్డు నుండి గడియారం సెంటర్లోని కాసోజు శ్రీకాంతాచారి విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి క్లాక్ టవర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేవరకొండ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి సమావేశము ఉన్నందున దానిని బీసీ సంఘాల నాయకులు అడ్డుకుంటారని భయంతో ఉదయం నాలుగు గంటలకే బీసీ సంఘాల నాయకులు నేలపట్ల సత్యనారాయణ, నల్ల సోమ మల్లన్న, కేశ బోయిన శంకర్ ముదిరాజ్ మరియు వాడపల్లి సాయిబాబా ముదిరాజ్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్బందించడం జరిగింది. ఈ నిర్బంధాన్ని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండివైఖరిని వ్యతిరేకిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సాయి ఈశ్వర చారి మరణానికి బాధ్యులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పేర్కొంటూ పోలీస్ స్టేషన్లోనే నిరసన ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పోలీస్ స్టేషన్ లోనే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో కాసోజు విశ్వనాథం, నల్లసోమ మల్లన్న, జెల్లా ఆదినారాయణ, కొల్లోజు సత్యనారాయణ, రాచకొండ గిరి, పసుపులేటి సీతారాములు, సొల్లేటి హరిప్రసాద్, తాండూరు చలమయ్య చారి, గొట్టిముక్కల చంద్రశేఖర్, కూరెళ్ళ మదనా చారి, రాగిపని విష్ణుమూర్తి, చంద్రశేఖర్, కన్నేకంటి సత్యనారాయణ, కూరెళ్ళ రమణాచారి, పెరికేటి వెంకటాచారి, చేపూరి కిషన్, చేల్లేటి కొండయ్య చారి తదితరులున్నారు

## బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**.. సముద్రల నగేష్**



**చింతపల్లి(పి.ఏ.పల్లి) డిశంబర్ 06 ప్రభాత వార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపరిచి నఅభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ అన్నారు. శనివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లా డుతూ.. మండలంలో వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ వరకు ప్రతీ గ్రామంలో బీజేపీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నారని పార్టీ శ్రేణులు అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు అందించి, అత్యధిక స్థానాలు గెలిపించాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రెండేళ్లుగా పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీ తరఫున అన్ని సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థులను నిలిపామని, మెజారిటీ స్థానాల్లో పార్టీ బల పరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా వ్య క్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తోందని, రోడ్లు, పీఎం కిసాన్, మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశానాల అభివృద్ధి వంటి పనులు ఆ నిధులతోనే నిర్వహిస్తారని వివరించారు. ఈ విషయాలను గ్రామాల్లోని ప్రజలకు తెలియజేయాలని పార్టీ శ్రేణులకు నగేష్ సూచించారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**చింతపల్లి (పి.ఏ.పల్లి)డిశంబర్ 06 ప్రభాత వార్త:**



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య అన్నారు. శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికి సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కీర్తించారు. మహిళల హక్కుల కోసం, వారి చదువు కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూర్ కృష్ణయ్య, ఎర్ర జగన్, చెన్నయ్య, సంజీవ, సిద్దె కృష్ణయ్య, జంగయ్య, శ్రీను, రామకృష్ణ, శేఖర్, ప్రసాద్, రాజు, రవి, యాదయ్య, వెంకటయ్య, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురి సర్పంచ్ అభ్యర్థుల బహిష్కరణ

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్**

**కట్టంగూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త,** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి వ్యతిరేకంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న పలువురు సర్పంచ్ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రమైన కట్టంగూర్, కలిమేర, పిట్టంపల్లి, చెరువుఅన్నారం, ఎరసానిగూడెం గ్రామాలకు చెందిన పలువురి సర్పంచ్ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ముక్కాముల శ్యామల శేఖర్, పిట్టంపల్లికి చెందిన చౌగోని ప్రమీల సాయిలు, కలిమెరకు చెందిన తోటకూరి జలేంద్ర యాదయ్య, చెరువు అన్నారం గ్రామానికి చెందిన చిలుముల సైదులు, ఎరసానిగూడెం గ్రామానికి చెందిన కోమ్మనబోయిన శంకర్ లు అధిష్టానం నిర్ణయించిన సర్పంచ్ అభ్యర్థులకు కాకుండా తామే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమంటూ తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని, ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకొని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతు న్నారని వారిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థు లకే కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నాయకులు గద్దపాటి దానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, కానుగు లింగయ్య, కొంపెల్లి యాదయ్య గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, గాదగోని వెంకన్నగౌడ్, పోగుల చంద్రయ్య, కొంపెల్లి సైదులు, కోమటి దశరథ, అంతటి రామకృష్ణ గౌడ్, కొంపెల్లి సైదులు గౌడ్, అంతటి అంజయ్య తదితరులు ఉన్నారు.



## నల్లగొండ వార్త

## చాట్ జిపిటిని అతిగా నమ్మవద్దు

**అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అర్చన మోర్య**



**నల్గొండ టౌన్ డిసెంబర్ 06, ప్రభాతవార్త:** నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో మ్యాథమెటిక్స్ విద్యార్థినీ, విద్యార్థులకు ఎక్స్టెన్షన్ క్లాసు ఏర్పాటు చేయడమైనది. హైదరాబాద్ కు చెందిన రిసోర్స్ పర్సన్ కేంద్రీయ విశ్వ విద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అర్చన మోర్యవిచ్చేశారు. వారు తమ క్లాసులో చాట్ జిపిటి గుడ్డిగా నమ్మవద్దని, ఆల్జీబ్రా మరియు జియోమెట్రి కలిసి ఏవిధంగా సమస్యలను పరిష్కరించ కలుగుతాయో, పాలినామీలు, అనేవి ఏవిధంగా కోడింగ్ లో ఉపయోగపడుతాయని తెలియజేశారు. ఇప్పటివరకు ఉన్నటువంటి గణిత శాస్త్రాన్ని ఏవిధంగా మన అవసరాలకు అనుగుణంగా అనువర్తించగలము తద్వారా మనము మంచి భవిష్యత్ నిర్మించుకోగలమని తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ 100 ఏళ్ల క్రితం కంటే పూర్వము వ్రాసినటువంటి గణిత సిద్ధాంతాలను నేటికీ అనువర్తించడం ద్వారా కంప్యూటర్ రంగంలో అభివృద్ధిని సాధిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి ఎం వెంకట్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ మధుకర్ రెడ్డి, కనకయ్య, మతిన్, బాల కార్తీక్, శోభ, పార్వతి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వేముల వెంకటేశం, మన్నెం వెంకటయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్గొండ పట్టణంలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

**నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**



**నల్గొండ టౌన్ డిసెంబర్ 06, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతిని శనివారం నల్లగొండ పట్టణం లో ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ బైపాస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ లు బొజ్జ శంకర్, ఏర్పుల రవి, ఖయ్యూం బేగ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తుల సహదేవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మల నాగిరెడ్డి, గురుజ వెంకన్న గౌడ్, బొజ్జ గోపి, బొజ్జ లక్ష్మీనారాయణ, మాలే చంద్రారెడ్డి, బొజ్జ ఖతర్నాక్, కొప్పుల సైదులు, బొజ్జ పాండు పాల్గొన్నారు

## జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతథంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోనిగ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు.




## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రామన్నపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త



భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు జాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ర లింగయ్య మాట్లాడుతూ అంబేద్కర్ జాతికి చేసిన సేవలు మరువలేనివని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు తలారి శేఖర్, ప్రధాన కార్యదర్శి నకరికంటి రవి, సహాయ కార్యదర్శి జింక లింగస్వామి, చిన్ని స్వామి, కోరబోయిన నరసింహ, సండ్ర గణేష్ ,గూనిరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను నిర్వహించడానికి సమన్వయంతో ఏర్పాట్లు చేసుకోవాలి

:ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష

రామన్నపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఈ నెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సూచించారు. సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి దంతూరి సత్యయ్య తో కలిసి శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షి దారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి సర్పంచిగా మానస ఏకగ్రీవ ఎన్నిక

భువనగిరి రూరల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త:



భువనగిరి మండల పరిధిలోని వడపర్తి సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన మానస ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శనివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలంలో అత్యధిక సీట్లు గెలవబోతున్నామని గ్రామాలలో పేద ప్రజలను అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు సర్పంచులను గెలిపిస్తుందని, గడపగడపకు తిరిగి ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేష్ చిస్తి, తంగళ్ళపల్లి రవికుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర చారి మృతి కి కాంగ్రెస్, బిజెపి పార్టీలే కారణం

.బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని

యాదగిరి.వలిగొండ డిసెంబర్ 06 ప్రభాతవార్త :



సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేసిన ప్రేరేపిత హత్య అని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై బీసీ,ఎస్సీ , మాల మహానాడు, స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి, ఈశ్వరాచారి మృతికి నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాయి ఈశ్వర చారి మృతి బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చి తప్పారని , అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు నలభై రెండు శాతం పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్ చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్, బిజెపి పార్టీల నిర్లక్ష్య కారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపనతో కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగినది, కాలిన తర్వాత అక్కడ స్థానికులు గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగినది, నిన్న సాయంత్రం నాలుగు గంటలకు సాయి ఈశ్వర్ మరణించడం జరిగినది. సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. సబ్బండ జాతులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అతని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామచందర్, అంజయ్య, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలా చారి, మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, పలుసం రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సిపిఎం పట్టణ కార్యదర్శి గార్లసు నరసింహ, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసచారి, బి సి పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్,పబ్బు స్వామి, దాసోజు విఠలాచారి, సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు, శ్రీనివాస చారి, శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం

నూతనకల్.. డిసెంబర్ 06 ప్రభాతవార్త..



రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నియామాలు అమల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించామని స్థానిక ఎస్సై నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఎన్నికల ప్రాముఖ్యత గురించి అర్థమయ్యేలా పోలీస్ కళాబృందం కళాకారులచే ఆటపాట సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించామని ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గాని అనుచిత పోస్టులు గాని చేయవద్దని అలా చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎల్లయ్య గోపయ్య చారి కృష్ణ గురులింగం సత్యం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత

భువనగిరి రూరల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణ పరిధిలోని హుస్నాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ రైతులకు చట్టాలు, హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మాధవి లత మాట్లాడుతూ రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,నకిలీ విత్తనాలతో మోసపోయినవారు వినియోగదారుల చట్టాన్ని ఆశ్రయించవచ్చని సూచించారు. ఏదైనా న్యాయ సహాయం కావలసి వస్తే 15100 ను కాని లేదా స్వయంగా న్యాయ సేవ సంస్థను ఆశ్రయించవచ్చని , తూకములో లేదా ఇతరత్ర నష్టం వాటిల్లినట్లయితే ఉచిత న్యాయ సలహా తీసుకొని చట్టపరమైన న్యాయం పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ సంబంధిత చట్టాలపై ముద్రించిన బ్రోచర్స్ ను రైతులకు అందచేసారు. అనంతరం కస్తూరిభాగాంధీ బాలికల పాఠశాలలోని బాలికలకు బాలల హక్కులు, బాల్య వివాహాల నిషేధం, విద్యాహక్కు చట్టం, బాల కార్మిక నిర్మూలన , న్యాయ సహాయం, జాతీయ న్యాయ సేవ సంస్థ బాలలకు రూపొందించిన పథకం అంశాలపై వివరించి, బాలికలు అడిగిన చట్టపరమైన సందేహాలపై నివృత్తి చేసారు. ఈ సందర్భంగా సహజ ఫౌండేషన్ టీమ్ సభ్యులు వి. శైలజ, విజయలత విద్యార్థినులకు చదువు, విలువలు, మానసిక వత్తిడిని ఏవిధంగా జయించాలి అనే అంశాలపై మానసిక శిక్షణ, వారి మంచి ప్రవర్తన ప్రేరణపై బోధించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాల్గొన్నారు.



## వెనుక బడిన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్

**మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నవభారత నిర్మాత... వెనుక బడిన వర్గాల ఆశా జ్యోతి భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని రైతు బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల బాధను తన భాదగా భావించి మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు, మహిళల సమానత్వపు హక్కులతో పాటు సామాజిక అసమానతలు తగ్గించేందుకు రిజర్వేషన్స్ కల్పించిన దార్శణికుడు అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రజలు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఉపాధ్యక్షులు ముండ్లగిరి కాంతయ్య, దారం మల్లేశ్ యాదవ్, పెరుమాళ్ళ ధనమ్మ, బంటు కవిత, ఇంజమూరి లలిత, చిత్రం ఉమ, నర్సయ్య విజయ్, జానయ్య, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు






## అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం.

**.సూర్యాపేట టౌన్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

భారత దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం కృషి చేసిన డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశగా పయనించాలని మాజీ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సి సెల్, ఐఎన్ టియుసి పట్టణ అధ్యక్షుడు వల్దాసు శ్రీను.. అధ్వర్యంలో.. డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని ఖమ్మం రోడ్డు సమీపంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్న కుటుంబంలో పుట్టిన స్వశక్తిగా ఎదిగి ప్రపంచ నాయకునిగా ఏదిగారు.బావితరాలకు మార్గదర్శిగా నిలిచారు. భారతదేశానికి రాజ్యాంగానికి అందించిన మహోన్నత వ్యక్తి, అత్యంత మేధా సంపత్తి కలిగిన గొప్ప దార్శనికుడు డా.అంబేద్కర్ అని అన్నారు. వారి జీవితం మొత్తం దేశానికి, అణగారిన పేద బడుగు బలహీన వర్గాల కోసం త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. రాజ్యాంగ పితామహుడు, ప్రపంచ మేధావి అంబేద్కర్ బాటలో ప్రజలు పయనించాలని అన్నారు. కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా జీవించాలని సూచించారు.కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని



ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.సమాజంలోని నిమ్నజాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశగా వైపు అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, పిడమర్తి నాగరాజు(డి ఆర్), ,బొజ్జ సంజయ్, పిడమర్తి ఉపేందర్,చింత మల్ల రమేష్,కుమ్మరికుంట్ల వేణు,నాగుల వాసు,రుద్రంగి రవి,చింత వెంకన్న, పందిరి మల్లేష్, సాజిత్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డగా ఆశీర్వదించండి..

**.మాడుగులపల్లి, డిసెంబర్ 06ప్రభాత వార్త**



కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, గత ప్రభుత్వం పేదలకు ఎన్నో మాయమాటలు చెప్పిందని, ఏ ఒక్కటి నెరవేర్చలేదని, గతం లో, అనేక మంది పేదలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి, ఇందిరమ్మ కాలనీనే ఏర్పాటు చేసిందని, ఇప్పుడు రేవంత్ పాలనలో ప్రజా ప్రభుత్వం తిరిగి అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తుందని, రోబోయే రోజులలో రెండవ విడతలో భాగంగా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేయించి గ్రామంలో ఇల్లు లేని ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా బాధ్యత తీసుకుంటానని, గ్రామంలో,మహిళలకు,స్వయం సహాయక సంఘాల సభ్యులకు,వృద్దులకు, ఒంటరి మహిళలకు,కుల,మత తార తమ్యం లేకుండా ప్రతిఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పట్ల,గ్రామ అభివృద్ధికీ కృషి చేస్తానని, మీ బిడ్డగా ఆశీర్వదించి, ఆదరించిగెలిపించాలని,కల్వలపాలెం గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి చిట్యాల సునీత దానియేలు గ్రామస్తులను కోరారు.

## దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత జాతి ముద్దుబిడ్డ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దళిత జాతి ముద్దు బిడ్డగా, సమాజంలో అణచివేయబడిన వర్గాల కోసం పోరాడారు అని అన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు సాధించిపెట్టడంలో కీలక పాత్ర పోషించారు అని అన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సంఘ సంస్కర్తగా, విద్యావేత్తగా దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, వారి ఆరాధ్య దైవంగా నిలిచారు అని అన్నారు. అంటరానితనాన్ని దూరం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.ఏ ఒక్కరి కోసం కాకుండా దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరానికి ఎంతో




మార్గదర్శకంగా ఉంటుందన్నారు.ఆయన చూపిన బాటలో నడిచి ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవం అన్నారు. ఓటు హక్కును కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ లతోపాటు బీసీ రిజర్వేషన్ కూడా వచ్చేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, భైరబోయిన శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, రాష్ట్ర మైనార్టీ నాయకులు సాజిదు, రిటైర్డ్ ఎస్సై అబ్దుల్లా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి యాత్ర విజయవంతం కావాలి

**47వ వార్డు ఇన్చార్జ్ అలీమ్**

**మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



ఆంజనేయ స్వామి దీక్ష ముగింపులో భాగంగా మాలధారణ చేసిన స్వాములు చేపట్టిన ఇరుముడి యాత్ర విజయవంతం కావాలని 47వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎం ఏ అలీం అన్నారు. శనివారం మాలధారణ చేసిన బంటు గిరి, వెంకటేష్, మణి స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మత సామరస్యం చాటారు. కులమత విబేధాలకు తావివ్వకుండా ఒకరి ఆచార సంప్రదాయాలని ఇతరులు గౌరవిస్తూ భిన్నత్వంలో ఏకత్వం చాటడటం భారతదేశ గొప్పతన మన్నారు.

## భారతదేశ రాజ్యాంగం అందించిన ఘనుడు అంబేద్కర్

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

:ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి రాజ్యాంగ ఫలాలు ప్రతి వర్గానికి దక్కేల చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనుమలపురి రవిబాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అంబేద్కర్ ఆశించిన విధంగా సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితవాడలో పుట్టి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించాడన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు దళిత బడుగు



బలహీన వర్గాల ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, మాల మహానాడు నాయకులు తలమల్ల హసేన్, ఎర్రమళ్ళ రాములు, పంగరెక్క సంజయ్, కాంగ్రెస్ నాయకులు అనుముల పూరి రాజీవ్, రాకేష్, సైదిరెడ్డి, అశోక్, సందీప్, నాగరాజు, అశోక్, వెంకటేష్, రావుల వెంకట్, కోలా మహేష్, రావుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మిర్యాలగూడ డిసెంబర్ 6 ప్రభాతవార్త**






సంఘం సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డివిజన్ అధ్యక్షులు బురుగు రూప్ రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ డివిజన్లో పనిచేస్తున్న గ్రామ పాలన అధికారులు సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. అనంతరం అందరి ఏకాభిప్రాయంతో డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గా బూరుగు రూప్ రావు, కార్యదర్శి గా కోడిరెక్క సంపత్ కుమార్, అనుముల మండలానికి చెందిన ఉపాధ్యక్షులు బట్టు నాగయ్య, తిరుమలగిరి సాగర్ చెందిన కన్వీనర్ పడిగిపాటి నవీన్ కుమార్, పెద్దవూరకు చెందిన కోశాధికారి షేక్ రఫీ, కార్యవర్గ సభ్యులుగా గాలి శ్యామ్ (దామరచర్ల) మట్టపల్లి గురువయ్య (త్రిపురారం) నిడిగొండ నరేష్ (నిడమానూరు) కొర్రబాలాజీ(అడవిదేవులపల్లి) దిర్షనపు రాంబాబు (వేములపల్లి) కమిటీని జిల్లా బాధ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 7న డివిజన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించనున్నట్లు జిల్లా బాధ్యులు పేర్కొన్నారు.

## మెరుగైన విద్యుత్ సేవలందించడమే ప్రజా బాట లక్ష్యం

**త్రిపురారం, డిసెంబర్ 6. ప్రభాతవార్త:.**

వివిధ కేటగిరీల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించడమే ప్రజా బాట లక్ష్యమని విద్యుత్ ఏఈ అడా వ త్ బాలు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ నియంత్రి కల వద్ద పిచ్చి మొక్కల తొలగింపు తో పాటు విద్యుత్ వైర్లను ఏబీస్విచ్ లను పరిశీలించి లూజు లైన్ల మరమ్మత్తు తదితర పనులను వారానికి రెండుసార్లు నిర్వహించనున్న ట్లు ఆయన తెలిపారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం పెంచికలదిన్న, జానల్ దిన్న గ్రామంలో శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్ ఆర్ పి ఏస్, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి సరిపోయేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించారని ఇందులో ప్రాథమిక హక్కుల రిజర్వేషన్లను మహిళా హక్కుల సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో తుది శ్వాసవిడిచారని ఈరోజును మహా పరి నిర్వాణ దినంగా జరుపుకుంటారని 1990లో భారత ప్రభుత్వం ఆయనకు మరణానంతరం అత్యంత పురస్కారమై భారతరత్న ప్రకటించిందని అంబేద్కర్ కేవలం దళితులకు నాయకుడు కాదని ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ



పంచాయతీ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాసరావు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ ఉట్కూరు సైదులు అల్వాల శ్రీధర్ పెరువు నాగరాజు కట్టా రామారావు, వల్లభనేని మాధవరావు ,ఆర్ కె ఉపేందర్ భుజంగరావు అజయ్ శ్రవణ్ వెంకటకృష్ణ గోపి సైదులు పత్తేపురంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర్లు కిరణ్ తదితరులు పాల్గొన్నారు




## నేరేడుచర్ల లో సర్పంచ్ కు 132, వార్డు సభ్యులకు 365 నామినేషన్లు..... నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు



**నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలో 19 గ్రామ పంచాయతీల కాను సర్పంచ్ పదవికి 132,168 వార్డు సభ్యులకు గాను 365 నామినేషన్ లు దాఖలైనాయి, ఈనెల 3, 4,5 తేదీలలో ఈ నామినేషన్ లు దాఖలు కాగా మండలంలో ఏర్పాటు చేసిన 6 నామినేషన్ కేంద్రాలలో అధికారులు శనివారం నామినేషన్ లను పరిశీలించారు, పరిశీలన అనంతరం ఆదివారం అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు, మండలంలో సర్పంచ్ పదవికి బక్కయ్య గూడెంలో 5, బోడల్ దిన్న లో 6, బూర్గుల తండాలో 4, చిల్లేపల్లిలో 8,దాచారంలో 7, దిర్శించర్లలో 7, ఫతేపురంలో 9, జానల్ దిన్న లో 6, కల్లూరులో 14, కందుల వారి గూడెంలో 4, లాల్ లక్ష్మీపురంలో 9, మేడారంలో 4, ముకుందాపురంలో 8, పెంచికల్ దీన్నే లో 16, పులగం బండ తండాలో 8, రోల్లవారిగూడెంలో 5, సోమవరంలో5, వైకుంటపురంలో 5, ఎల్లారంలో 2 నామినేషన్లు దాఖలైనాయి, మండలంలో పెంచికల్ దిన్న గ్రామంలో సర్పంచ్ పదవికి అత్యధికంగా 16 నామినేషన్ లు, అత్యల్పంగా ఎల్లారంలో 2 నామినేషన్లు దాఖలైనాయి

## టాలెంట్ టెస్టులో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

జాతీయస్థాయిలో ఇంటర్నేషన ల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐ ఎన్ టీఎస్ ఓ ) లో హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను ఘనపరిచి పలు ప్రశం సా పత్రాలు ప్రోత్సాహక బహు మతులు పొందినట్లు ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలి పారు. బహుమతులు ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులను శనివారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందంతో కలిసి అభినందించి ఆయన మాట్లాడు తూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది పాల్గొనే ఒలంపియాడ్ నేషనల్ టెస్ట్ పోటీలలో పాఠశాల విద్యా ర్థులు మంచి ప్రతిభలో అత్యుత్తమ స్థాయి ర్యాంకులను సాధించినట్లు ఆయన తెలిపారు. గణితం సైన్స్, రీజనింగ్, ఇంగ్లీష్ విభాగాల్లో పాఠశాల చెందిన విద్యార్థులు రాణించారని కితాబిచ్చారు. పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయుల సహకారంతో అన్ని రంగాల్లో రాణించే విధంగా నిష్ణాతులుగా మార్చే కృషి చేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, శ్రీనివాసరెడ్డి రామ కృష్ణారెడ్డి, మాల కొండయ్య, ప్రియాంక, సాయి దుర్గ, తేజస్వి కవిత, గురవయ్య, హనుమ సబీ నా, సైదయ్య సతీష్, సాజిదా విజయ్ కుమార్ సాజిదా, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**గరిడేపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గరిడేపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని జై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు త్రిపురంఅంజన్ రెడ్డి, కడియం స్వప్న వెంకట్ రెడ్డి, బండ నర్సిరెడ్డి, మేకపోతుల వెంకటమ్మ, చంద్రయ్య, పిట్ట బాబు, పెండెం శోభ, ధనయ్య, జై భీమ్ అధ్యక్షులు కొత్తపల్లి రవి, మాతంగి సంజీవ, పిట్ట సైదులు, రాజ మహమ్మద్, గుండు సైదులు, నాగార్జున, శేఖర్, వినోద్, అఖిల్, సోమయ్య, రవి, నాగార్జున, సైదులు, దావీదు, గురేష్, వీరబాబు, నవీన్, అనిల్, పాపయ్య, వినోద్, హరీష్, శివ, శీను, బొందయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుధర్శణయాగములు

**మేళ్ళచెరువు డిసెంబర్ 6 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోధా, భూలీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి, ప్రియానగర్లో గల శ్రీకోదండ రామస్వామి ఆలయాలలో శనివారం సంధర్భముగా శ్రీసుధర్శణయాగములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నళ్ళన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజ్ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 6, ప్రభాత వార్త :**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ప్రతిభ తో ముందుకు సాగాలని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు లు అన్నారు. శనివారం పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశా లలో క్రీడా దినోత్సవం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా విద్యా ర్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా విద్యార్థు లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థులుగా వారు పాల్గొని మాట్లా డుతూ క్రీడలు శారీరక దృఢ త్వం,వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయని పేర్కొన్నారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతు లను అందజేశారు. సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. ఈ కార్య క్రమంలో పాఠశాల సీఈఓ చంద్రశేఖర్, డిసి ప్రకాష్, ప్రిన్సి పాల్ మురుగన్ పిళ్లై, ఉపాధ్యా యులు తల్లిదండ్రులు విద్యార్థు లు పాల్గొన్నారు

## నేరేడుచర్ల మండలంలో 30 వార్డులు ఏకగ్రీవం

**నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నేరేడుచర్లమండలంలో 19 గ్రామపంచాయతీలలో 168 వార్డులకు గాను 30 వార్డులు ఏకగ్రీవం అయినట్లు ఎండిఓ సోమ సుందర్ రెడ్డి శనివారం సాయంత్రం వెల్లడించారు, మండలంలో బోడలుదిన్న గ్రామపంచాయతీలో 3 వార్డులు, చిల్లేపల్లిలో 4, జానల్ దిన్న లో 5, కల్లూరులో 1, లాల్ లక్ష్మి పురం లో 2, రోళ్లవారిగూడెంలో6, వైకుంఠాపురంలో 5, ఎల్లారంలో 3, పులగం బండ తండలో 1 వార్డులకు నామినేషన్ల పరిశీలన అనంతరం ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవం అయినట్లు ఎండిఓ తెలిపారు

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల ఇరుముడి



**నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవా ర్త**

నేరేడుచర్ల లోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు,గత 45 రోజులుగా అయ్యప్ప స్వామి మాలాధారణం ధరించి అయ్యప్ప భక్తులు శబరిమలై బయలుదేరి వెళుతున్న సందర్భంగా ఇరుముడి మహోత్సవాన్ని గురుస్వాములు చిట్యాల శ్రీను, ఐల శీను, వేణు ల ఆధ్వర్యంలో అత్యంత సాంప్రదాసిద్ధంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి బస్సులో తీర్థయాత్రలతో శబరిమలైతరలి వెళ్లారు, అయ్యప్ప స్వాములకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి పర్యవేక్షించారు

## మేళ్లచెరువు మండలంలో 438 నామినేషన్లు

**మేళ్లచెరువు డిసెంబర్ 6 ప్రభాత వార్త**

మండలంలోని 16 గ్రామపంచాయతీల ఎన్నికలకు 438 నామినేషన్లు వచ్చాయని శనివారం అధికారులు తెలిపారు 16 సర్పంచ్ స్థానాలకు 82 నామినేషన్లు 152 వార్డు సభ్యుల స్థానాలకు 356 నామినేషన్లు మొత్తం కలిపి 438 నామినేషన్ వచ్చాయని వివరించారు

## ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

**ఆలేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

ఆలేరు మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు చెందిన ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు, ఈ నెల 11న జరిగే తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలక్షన్ డ్యూటీ నేపథ్యంలో తమ ఓటు హక్కును కోల్పోకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎం.పి.డీ.ఓ సత్యఅంజనేయ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఎలక్షన్ డ్యూటీకి నియమితులైన ఉద్యోగులు రేపు (7వ తేదీ, ఆదివారం) ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వేయవచ్చు. ఇందుకోసం ఆలేరు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు తప్పనిసరిగా ఓటర్ కార్డు డ్యూటీ ఆర్డర్ కాపీ జిరాక్స్ తీసుకురావాలని అధికారులు సూచించారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



**ఆలేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాయకులు అంబేద్కర్ ప్రతిపౌరునికి సమాన హక్కులు, ప్రత్యేకంగా 18 సంవత్సరాలు నిండిన యువకులు యువతులకు ఓటు హక్కును ప్రసాదించిన దూరదృష్టి నాయకుడని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. మహనీయుని ఆశయ సాధన కోసం నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు, బలేపు సంపత్ కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి, భీమ గోనీ సంతోష్ గౌడ్, బెదర బోయిన వెంకటేష్, మామిడాల అంజయ్య, మామిడాల నరసింహులు, మోత్కూర్ ఐలయ్య, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, కోపరేటివ్ డైరెక్టర్ ఆరె మల్లేశం, అమృతం బాలరాజ్, చాడ రాజు, మామిడాల బాల మల్లేశం, బల్లెపూ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఐల్లయ్య అండతో అభివృద్ధి చేస్తా

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో యాదగిరిగుట్ట మండల పరధిలోని కాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి ఎడ్ల రాంరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలో వార్డ్ మెంబర్ల తో కలసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ఉంగరము గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల రాంరెడ్డి ఓటును అభ్యర్థించారు. సర్పంచ్ అభ్యర్థి ఎడ్ల రాంరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య అండదండలతో గ్రామ అభివృద్ధి చేసి చూపిస్త, ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అని ప్రజలని వేడుకున్నారు.

### ఆశీర్వాదిస్తే అంబులెన్సు ను అందుబాటులోకి తేస్తా



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో యాదగిరిగుట్ట మండల పరధిలోని కాచారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కొండం ఉపేందర్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలో వార్డ్ మెంబర్ల తో కలసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి ఉపేందర్ రెడ్డి ఓటును అభ్యర్థించారు. సర్పంచ్ అభ్యర్థి ఉపేందర్ రెడ్డి గ్రామ మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ నన్ను సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామ ప్రజలకు అంబులెన్సు సేవలను అందుబాట్టులోకి తీసుకు వస్తా, అలాగే సీసీ రోడ్లు, గ్రామ సమస్యలు ఏమి వున్నా తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణ దాతలకు ఘన సత్కారం



**రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

రాజాపేట లోని 400 సంవత్సరాల చరిత్ర గల శ్రీ వెంకటేశ్వర స్వామి మఠం దేవాలయం పునర్నిర్మాణ దాతలకు శనివారం ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ స్వామి దాస్ వైష్ణవ్, రామేశ్వర్ దాస్ వైష్ణవ్ లు ఘనంగా సత్కరించారు. అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, ఆలయ వంశపారంపర్య అర్చన స్వాములు సత్యనారాయణ దాస్ మహంతులో వేద ఆశీర్వచనం చేసి దాతలకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయినందుకు కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు శ్రీ స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా దాతలకు గోత్రనామార్చనలు గావించారు. ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తూ శ్రీ స్వామివారి నామస్మరణ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

## అందరికీ ఆదర్శం అంబేద్కర్ జీవితం

**రాజాపేట, డిసెంబర్ 6, ప్రభతవార్త :**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని ఆయన సేవలు వెలకట్టలేనివని టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఎర్రగోకుల జస్వంత్ అన్నారు. శనివారం రాజాపేట లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఇతర నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

**రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలో పూస సురేష్ మృతిచెందగా శనివారం జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 5000 రూపాయల (174 వ,) ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి రాజు, దాచేపల్లి శ్రీను, గౌటె రాజు, చిగుళ్ల బీరయ్య, చలమల్లపల్లి లక్ష్మణ్, గౌటే లక్ష్మణ్, కోయ మధు, రాజు, నర్సింలు కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సత్తా చాటాలి: ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవా ర్త**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు




## ఉత్తమ తల్లులకు భవిత సెంటర్లో సన్మానం



**రాజాపేట డిసెంబర్ 5 ప్రభాతవా**

రాజాపేట భవిత సెంటర్ లో సేవలను గుర్తించి పిల్లలను క్రమం తప్పకుండా భవితా సెంటర్ కి హాజరవుతున్నందుకు ఉత్తమ తల్లులకు శుక్రవారం సన్మానం చేసి అభినందనలు తెలిపారు. భవిత సెంటర్ నిర్వాహకురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## డా.బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**.యాదగిరిగుట్ట, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట పట్టణంలో డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధింతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలవేసి, జోహార్! బి ఆర్ అంబేద్కర్ జోహార్!!అనే నినాదాలతో అతనికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఎంఆర్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. చేసి బీసీ నాయకుడు దండ్ల వెంకటయ్య చే తపూల మాల వేయించి నివాళులు అర్పించడం జరిగింది. ఆ తరువాత నాయకులు మాట్లాడుతు భారత దేశానికి ఒక అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు బిఆర్ అంబేద్కర్. సమాజంలో ఉన్న అసమాన తలపై ఆయన చేసిన పోరాటాలు భారతదేశ చరిత్రలో సుస్థిరంగా ఉన్నాయి. అంటరానితనాన్ని తుద ముట్టించడం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు బిఆర్ అంబేద్కర్. ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కులు అన్ని వర్గాలకు అందాలని రాజ్యాంగంలో పొందుపరచిన మహనీయుడు బి ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఘన మైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్పీఎస్ జాతీయ పొలిటిభ్యూరో సభ్యులు మంద శంకర్, బీ సీ నాయకులు దండ్ల వెంకటయ్య, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మీసాల ఉప్పలయ్య, ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ, దళిత సంఘాల నాయకులు కొన్నే వెంకటేష్, పాపట్ల నరహరి, సిపిఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, సీనియర్ నాయకులు సీసా శ్రీనివాస్ గుడ్, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ, బీసీ నాయకులు గుండ్ల పల్లి వెంకటేష్, ఎంఆర్పీఎస్ పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి, సీనియర్ నాయకులు కోట ఉపేందర్, శివరాత్రి నరసింహ, శివరాత్రి శి వతదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట లో అంబేద్కర్ వర్ధంతి

**రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన రాజాపేట లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్ అభిమానులు యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి.

**తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలో ఎక్స్ రోడ్డ పూలే అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వర్ధంతి కార్యక్రమంలో తిరుమలగిరి మండల రాజకీయ పుర ప్రముఖులు సామాజిక ప్రజాసంఘాల నాయకులు డాక్టర్లు లాయర్లు జర్నలిస్టులు ఉద్యోగస్తులు విద్యార్థులు బీసీ సంఘాల నేతలు నాయకులు అందరూ కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వై నరేష్



ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు కందుకూరు సోమన్న మాదిగ చిప్పలపల్లి నాగార్జున కొత్తగట్టు మల్లన్న కందుకూరి అంబేద్కర్ పేరాల వీరేష్ కందుకూరి ప్రవీణ్ జమిలాల్ గిలకత్తుల రామ్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాత వార్త**

తాటిపాముల గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఫుట్బాల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయపల్లి కృష్ణయ్య కోరారు. శుక్రవారం నాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ప్రజలు గెలిపిస్తే విద్య అభివృద్ధికి ప్రదమ ప్రాధా న్యత ఇచ్చి ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు నూత న భవనాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గార్ల కుంట బాటను తారు రోడ్డుగా మార్చి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తా, కొత్తపల్లి వెళ్లే బాటను. తారు రోడ్డుగా మార్చి ప్రబందరికీ సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తాను.మంత్రి ఎంపీ ఎమ్మెల్యే సహకారంతో అంగన్వాడీ భవనాలను మంజూరు చేయించి త్వరగా అన్ని వసతులతో నిర్మాణం చేస్తామని చెప్పారు. గుండాల మండలానికి తిరుమలగిరి మండలానికి తాటిపాముల మధ్యలో ఉన్న వసంత వాగుపై బ్రిడ్జి మంత్రి ఉత్తమ్, ఎంపీ చామల, ఎమ్మెల్యే సామేలు సహకారంతో బ్రిడ్జి మంజూరు అయిందని త్వరలోనే నిర్మాణ పనులు జరుగుతున్నాయి చెప్పారు అదే కాకుండా ఈ ప్రాంత ప్రజలకు గ్రౌండ్ వాటర్ లేక యాసంగి సీజన్లో



నీటి కొరతతో రైతులు వరి పంటలు వేసుకోక ఇబ్బందులు పడుతుండడంతో మంత్రి చొరవతో ఈ ప్రాంతానికి చెక్ డాం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు ఇక్కడ చెక్ డ్యాం పనులు కూడా కొనసాగుతున్నాయి. దీనితో ఈ ప్రాంతంలోని భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి కొరత లేకుండా చేస్తామన్నారు. దేవా దుల ప్రాజెక్టు నుంచి గ్రామానికి త్రాగునీరు అందే విధంగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర భారీ నీటిపాదు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు మీ అందరి సహకారంతో నన్ను గ్రామ సర్పంచిగా గెలిపిస్తే ఇవేగాక మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి మీ మండలాలు పొందుతారని ఆయన చెప్పారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 06 (ప్రభాత వార్త)**

అర్వపల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు బందెల అర్వపల్లి, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి సామాన్యుడు స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మార్గదర్శక దీపంలా నిలుస్తుందని పేర్కొన్నారు.నాయకులు మాట్లాడుతూ "రాజ్యాంగం ప్రతి భారతీయుడికి పవిత్ర గ్రంథం. అంబేద్కర్ చూపిన దారిలో నడిస్తేనే దేశం సమానత్వం, న్యాయం, సోదర భావంతో ముందుకు సాగుతుంది" అని



అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంకుడుపాల రవీందర్, రాష్ట్ర కన్వీనర్ పగిడిమర్రి రామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు చిల్లంచర్ల విద్యాసాగర్, భైరబోయిన మహారాజ్, నోముల పుల్లయ్య, సురేష్, అంజయ్య, ప్రజాస్వామిక వాది మీలా వెంకటేశ్వర్లు, భూమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**తుంగతుర్తి. డిసెంబర్ 5. (ప్రభాత వార్త)**



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందంర్భంగా తుంగతుర్తి లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ అంబేద్కర్ చిన్న కుటుంబంలో పుట్టిన స్వశక్తిగా ఎదిగి ప్రపంచ నాయకునిగా ఏదిగారు అని అన్నారు.బావితరాలకు మార్గదర్శిగా నిలిచారని భారతదేశానికి రాజ్యాంగం అందించిన మహోన్నత వ్యక్తి, అత్యంత మేధా సంపత్తి కలిగిన గొప్ప దార్శనికుడు డా బిఆర్అంబేద్కర్ అని అన్నారు.కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అంబేద్కర్ అని అన్నారు.సమాజంలోని నిమ్న నా జాతి వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసే దిశ వైపు గా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసినట్లు వివరించారు. అంబేద్కర్ కృషి వల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తడకమల్ల రవికుమార్. బొంకూరి మల్లేష్. బొజ్జ సాయికిరణ్. కే వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త



## మద్యం పట్టివేత

**తుంగతుర్తి. డిసెంబర్ 6. ప్రభాత వార్త**



ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిటి చిప్పలపల్లి యాదగిరి అన్నారు. శనివారం మండల పరిధిలో నీ గానుగ బండ గ్రామానికి ఫ్లయ్యింగ్ స్కాడ్ వాహనం వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా బైక్ పై ఎస్సారెస్పీ కెనాల్ పైనుంచి వెళ్ళుతుండగా వెంబడించారు . ఫ్లయింగ్ స్కాడ్ వాహనాన్ని చూసి బైక్ పై ఉన్న వ్యక్తులు 9.600 లీ లిక్కర్ ,13 బీర్లను వదిలి వెళ్లారు. వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.స్వాధీనం చేసుకొన్న మద్యాన్ని ,బీర్లను ఎక్సైజ్ పోలీసులకు అప్పగించామని తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫ్లేయింగ్ స్కాడ్ టీం ఉన్నారు.

## నిడమనూరు మండలంలో సర్పంచ్ బరిలో 83 మంది పోటీ

**నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్6**

నిడమనూరు మండలంలో 29 గ్రామ పంచాయతీల గాను జరుగుతున్న ఎలక్షన్లలో 162 మంది సర్పంచ్ నామినేషన్లు వేసినారు. 79 మంది ఉపసంహరించుకోగా 83 మంది మండలంలో సర్పంచ్ అభ్యర్థులు పోటీలో బరిలో ఉన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామపంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు. మండలంలో 256 వార్డు ఉండగా 13 వార్డులు మాత్రమే ఏకగ్రీవం అయినట్లు శనివారం నిడమనూరు మండలం ఎంపీడీవో హిమబిందు తెలిపారు.

## అర్వపల్లి గ్రామ అభివృద్ధి దిశగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచారం

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 06 (ప్రభాత వార్త)**

అర్వపల్లి గ్రామ అభివృద్ధి దిశగా బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పులిచర్ల ప్రభు యాదవ్ ప్రచారం ఊపందుకుంది. బి.టెక్ పూర్తి చేసి తన తండ్రి అకాల మరణంతో గత 15 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ గ్రామస్తులతో కలిసి జీవనం సాగించిన ప్రభు, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని కెసిఆర్ ఆశయం, తెలంగాణ విజన్తో ఆకర్షితుడై బీఆర్ఎస్ పార్టీలో అడుగుపెట్టారు.మండల యూత్ అధ్యక్షుడిగా, లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానం పాలక సభ్యునిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, తన సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. తమ పూర్వీకుల కాలం నుండి కొనసాగుతున్న ప్రసిద్ధ ఉమామహేశ్వర స్వామి ఆలయ కమిటీలో అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, సేవాభావాన్ని కొనసాగిస్తున్నారు."నేను ఏ పదవిలో ఉన్నా వ్యక్తిగత లాభం కోసం కాదు.. ప్రజల కోసం పనిచేయడమే నా ధ్యేయం. మేము సంపాదించడానికి రాలేదు. ప్రభుత్వ పథకాలతో పాటు ఆపదలో ఉన్న పేదవారికి మా నాన్న జ్ఞాపకార్థం సొంత ఖర్చుతో సహాయం చేస్తాను. నేను బీసీ వర్గానికి చెందిన రైతు బిడ్డను అర్వపల్లి ప్రజల కష్టాలు నాకు తెలుసు. ఇక ముందు కూడా ప్రజలందరినీ నా కుటుంబ సభ్యుల్లా చూసుకుంటాను" అని ప్రభు భావోద్వేగంతో తెలిపారు.ఈ ఎన్నికల్లో ప్రభుతో పాటు ఆయన సతీమణి పులిచర్ల స్వప్న కూడా వార్డ్ సభ్యురాలిగా బరిలో నిలవడం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. స్వప్న మాట్లాడుతూ."మాకు పదవులు కావాలని కాదు.. ప్రజలు నమ్మి ఇచ్చిన బాధ్యత సేవగా భావించి ముందుకు వస్తున్నాం. అవకాశం ఇస్తే మేము మీ కొడుకుగా.. మీ ఆడపడుచుగా ప్రతి ఇంటికి అందుబాటులో ఉంటాం" అని చెప్పారు.గ్రామ ప్రజలు, యువత,



మహిళలు వీరి సేవాధర్మం, అందుబాటు మనస్తత్వం చూసి ఈ యువ దంపతులు సమకాలీన రాజకీయాలకు ఆదర్శంగా నిలుస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వారి వినూత్న ప్రచారం, క్రమశిక్షణ, వార్డ్ సభ్యులు మరియు సీనియర్ నాయకుల సమన్వయం గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. బడుగు బలహీన వర్గాలు, రైతులు, మహిళలు, యువత ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వంతో పోరాడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభు-స్వప్న దంపతులు హామీ ఇస్తున్నారు

## చౌటుప్పల్ మండలంలో... 26 పంచాయతీ సర్పంచ్ స్థానాలకు 101 నామినేషన్లు236 వార్డు స్థానాలకు 627

**చౌటుప్పల్ డిసెంబర్ 6 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామపంచాయతీలకు, 236 వార్డు స్థానాలకు మూడో విడత ఈ నెల 17వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లుగా జిల్లా ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో సందీప్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీలు ఉండగా వాటికి సంబంధించిన నామినేషన్లను దాఖలు చేయడం కోసం 7 సెక్టార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, గత మూడు రోజులుగా గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలకు 101 మంది తమ తమ నామినేషన్లను దాఖలు చేశారని, 236 వార్డు మెంబర్స్ స్థానాలకు 627 మంది తమ తమ నామినేషన్లను దాఖలు చేశారని ఎంపీడీవో తెలిపారు. ఎనగంటి తండా సర్పంచ్ స్థానాలకు 7, పీపల్ పహాడ్ 2, అల్లాపురం 5, డి. నాగారం 3, కొయ్యలగూడెం 3, ఎల్లం బావి 3, ఎల్లగిరి 4, ధర్మోజి గూడెం 3, డి మల్కాపురం 7, తూప్రాన్ పేట్ 3, కైతాపురం6, పంతంగి4, ఆరెగూడెం3, గుండ్ల బావి4, కాట్రేవు4 జై కేసారం2, కుంట్ల గూడెం3 నేలపట్ల3, చిన్న కొండూరు 5, పెద్ద కొండూరు2, మసీదు గూడెం4, అంకిరెడ్డి గూడెం 7, చింతలగూడెం2 దామెర 2 చొప్పున సర్పంచ్ పదవులకు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో మిగిలిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం జరుగుతుందని ఎంపీడీవో సందీప్ కుమార్ తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**చౌటుప్పల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం చౌటుప్పల్ పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, నల్ల నరసింహ, రావుల స్వామి, మాదాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు బోదుల లింగస్వామి, నరసింహ ల



ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**త్రిపురారం,డిసెంబర్ 6. ప్రభాసవార్త:.**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్69 వర్ధంతి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో నిర్వహించారు. మండలములోని బొర్రాయిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమములో ఎంఈఓ రామావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి చల్లా రవికుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి పులిజాల విష్ణు కుమార్, జిపిఓ పగడాల సైదులు, పంచాయతీ కార్యదర్శులు గజ్జె ల అనిత, అజ్మత్, పూసపాటి నాగరాజు కంప్యూటర్ ఆపరేటర్ కలకొండ శివకృష్ణ



తదితరులున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రె క్క రాజేందర్, జిపిఓ అవిరెండ్ల సైదులు, కంప్యూటర్ ఆపరేటర్ మంజుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

**ఎమ్మెల్యేలు బిఎల్ఆర్,జైవీర్ రెడ్డి**

**మిర్యాలగూడ డిసెంబర్ 6 ప్రభాతవార్త**



భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలను, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు,సిద్ధాంతాలను గుర్తు చేసుకుంటూ, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, పట్టణ నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్, పొలగాని వెంకటేష్ గౌడ్ పలుకుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీ సుభాష్ నగర్ చౌరస్తా దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి అంబటి వెంకటకృష్ణ, పాతరబోయిన వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్,కోటేష్, సైదులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**తిరుమలగిరి డిసెంబర్ 6 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ప్రస్తుతం జరగబోవు గ్రామపంచాయతీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని, ఎలక్షన్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని ఉద్దేశంతో, తిరుమలగిరి మండల పరిధిలో తొండ గ్రామంలో నాగారం సర్కిల్ సిఐ, డి నాగేశ్వరరావు, తిరుమలగిరి ఎస్సై, బి. వెంకట్ రెడ్డి , నాగారం ఎస్సై, చిరంజీవి, అర్వపల్లి ఎస్సై, సైదులు మరియు సర్కిల్ మూడు స్టేషన్ల సిబ్బందితో కలిపి సుమారు 60 మందితో తొండ గ్రామంలో కవాతు నిర్వహించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిపించుకోవాలని ప్రజలకు సూచించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వవద్దని వారన్నారు ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరిగినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.



## చౌటుప్పల్ వార్త



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన పాశం సంజయ్ బాబు



**చౌటుప్పల్, డిసెంబర్ 6ప్రభాతవార్త**

భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ శనివారం రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి శాలువా కప్పి సన్మానించారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలమోని శ్రీకాంత్, గంగానమోని శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ లో 31 పంచాయతీలకు సర్పంచ్ పదవి కోసం

## 164 మంది 260 వార్డులకు 712 మంది నామినేషన్ దాఖలు

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 6 ప్రభాతవాస్తంస్థాన్**

మండలం స్థానిక సమరంలో 31 గ్రామపంచాయతీలో గాను పల్లగట్టు తండా, వాచ్య తండా,కడపకండి తండా,గ్రామ పంచాయతీలకు ఒక్కరు చొప్పున సర్పంచ్ అభ్యర్థులకు నామినేషన్ వేయగా,మిగతా 28 గ్రామపంచాయతీలో గాను 164 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేశారు.260 వార్డు లకు గాను 712 మంది అభ్యర్థులు నామినేషన్ దరఖాస్తు చేశారు.మూడో విడతలో భాగంగా ఈ నెల 17న జరిగే స్థానిక సమరంలో చిమిరియాల 7, గుడిమల్కాపురం 10, కోతులాపురం 3, కంకణాలగూడ 8, మహ్మదాబాద్ 3, లచ్చమ్మ గూడెం 5, చిల్లాపురం 7, కొర్ర తండా 4, డాకుతాండ 9,జనగాం 10,గంగముల తండా 4,బోటిమి తండా 2,నారాయణపురం 7, వెంకం బావి తండా 3, కదిలా బాయ్ తండ 3,రాచకొండ 3, కొత్తగూడెం 10, పుట్టపాక 4, సర్వేల 5, అల్లం దేవి చెరువు 7, మల్లారెడ్డి గూడెం 3,గుజ్జ 5, లింగ వారి గూడెం 5, వాయిలపల్లి 15, మరి బాయ్ తండా 5,రాధానగర్ తండా 7,పోర్లగడ్డ తండా 4. కాగా మండలంలో ని వాయిల పెల్లి గ్రామంలో అత్యధికంగా 15 మంది అభ్యర్థులు బరిలో ఉండేందుకు దరఖాస్తులు చేశారు. కనిష్టంగా బోటు మీద తండా లో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దరఖాస్తు చేశారు

## గుండె పోటుతో హోమ్ గార్డ్ మృతి

**మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో హోమ్ గార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్న కారంపూడి నాగేందర్(46) శనివారం తెల్లవారుజామున గుండె పోటుతో మరణించాడు. మృతునికి భార్య కుమార్తె ఉన్నారు. హోమ్ గార్డ్ ఆవిర్భవ దినోత్సవం నాడే విధుల్లో ఉన్న నాగేందర్ గుండె పోటుకు గురై మరణించటం పట్ల తోటి హోమ్ గార్డ్స్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. పోలీసు సంక్షేమ సంఘం తరఫున హెడ్ కానిస్టేబుల్ రాంబాబు హాజరై నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియలకు నగదు అందజేశారు.

## జోగ్గూడెం పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం

**కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సర్పంచ్ గా కాంగ్రెస్ నాయకులు భూక్య లక్ష్మణ్ సతీమణి సైదమ్మ ఎన్నికయ్యారు. అదే విధంగా పంచాయతీ పరిధిలోని ఎనిమిది వార్డులు సైతం ఏకగ్రీవం కావ డం జరిగింది. జోగ్గూడెం పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో నూతన పంచాయతీ పాలకవర్గాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, మాజీ ఎంపీపీ జర్పల లక్ష్మణ్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కాంగ్రె స్ నాయకులు జర్పల పుల్ సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు హట్కర్ శంకర్, గ్రామస్తు లు, రాజకీయ పక్షాల నాయకులు శనివా రం అభినందించారు. కాగా పంచాయతీ సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ సైదమ్మ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గ్రామస్తులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్నాథ్ తండా ఎన్నిక ఏకగ్రీవం

**కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జగన్నాథ్ తండా పంచాయితీ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. సర్పంచ్ గా బానోత్ దీను ఎన్నికయ్యారు. పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో గ్రామస్తులు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందోత్స వాలతో సంబరాలను నిర్వహించారు

## మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**వైరా రూరల్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త )**

వైరా మండలం లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ . పాల్గొంటారని క్యాంప్ ఆఫీస్ వర్గాలుతెలిపాయి. తాటిపూడి, కోస్టాలఉదయం:08:00గంటలకురెబ్బవరం ఉదయం:09:00గంటలకుగొల్లపూడి ఉదయం:10:0గంటలకువల్లాపురం ఉదయం:11:00గంటలకుపాలడుగుమధ్యాహ్నం 12:00 గంటలకు మధ్యాహ్నం 01:00 గంటలకు దాచపురంమధ్యాహ్నం 02:00గంటలకు గరికపాడు మధ్యాహ్నం 03:00గంటలకు లింగన్నపాలెం సాయంత్రం 04:00 గంటలకువిప్పలమడక సాయంత్రం 05:00 గంటలకు రేబీసిరిపురం సాయంత్రం 0600 గంటలకు స్టేజి పినపాకసాయంత్రం 07:00 గంటలకు గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల విజయాన్ని కాంక్షిస్తూ శాసనస భ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ పర్యటించి ప్రచారంలో పాల్గొంటారు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్దయెత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**తుర్కపల్లి ,నవంబర్ 06 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామానికి పాంగల కిష్టయ్య, కొంపల్లి బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాలకు మాజీ సర్పంచ్ సక్కుల మోహన్ రెడ్డి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి కనకరాజు, పాంగల బాలకృష్ణ ,రాళ్ల బండి సుగ్రీవ చారి, దాసరి శ్రీశైలం యాదవ్ ,దేశ పాండే బాలయ్య, దాసరి సద్గురువులు, జాగిల్లపురం సతీష్, గుంటి శ్రీశైలం పాల్గొన్నారు

## మండలంలో 8 పంచాయతీలు ఏకగ్రీవం....

## 24 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు.

**త్రిపురారం, డిసెంబర్ 6. ప్రభాతవార్త:.**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గత నెల 30 నుండి ఈ నెల రెండు వరకు మండలంలోని 32 గ్రామపంచాయతీలకు 9 క్లస్టర్ల ద్వారా స్వీకరించిన దరఖాస్తులస్క్రూ టి ని అనంతరం సరైన నామినేషన్ల పత్రాల పరిశీలన అనంతరం శనివారము నిర్వహించిన ఉపసంహరణ కార్యక్రమంలో మండలములోని ఎనిమిది గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. మిగిలిన 24 గ్రామ పంచాయతీలకు ఈనెల 14న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీలు వివరాలు ఇలా ఉన్నాయి. లోక్య తండా దానావత్ జ్యోతి ( బారాస ), సత్యం పాడు తండా భూక్య పా వని( కాంగ్రెస్), మర్రిగూడెం బిట్టు సింధు( కాంగ్రెస్), బడాయి గడ్డ దానవత్ సైదా నాయక్ (కాంగ్రెస్), అల్వాలపాడు రమావత్ బుజ్జి (కాంగ్రెస్), వస్రా ం తండా ధనవత్ లలిత( కాంగ్రెస్), కుంకుడు చెట్టు తండా పానుగోతు కిషన్( కాంగ్రెస్), రూప్లా తండా ధనావతు రఘునాయక్( కాంగ్రెస్) లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. 24 సర్పంచి పదవులకు 81 మంది, మొత్తం 270 వార్డులకు గాను 90 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 150 వార్డులకు 495 మంది అభ్యర్థులు వార్డు సభ్యుల పదవులకు బరి లో నిలిచినట్లు ఆమె తెలిపారు.

## తిలక్ నగర్ లో అంబేద్కర్ వర్ధంతి



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 06, ప్రభాతవార్త :**

బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సంద ర్భంగా హుజూర్ నగర్ పట్టణం లోని తిలక్ నగర్ కు చెందిన అంబేద్కర్ అసోసియేషన్ కమి టీ అధ్యక్షులు కోలపూడి యోహా న్ ఆధ్వర్యం లో శనివారం అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మోనం పాటించి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలపూడి యోహాన్ మాట్లాడుతూ అంబేద్కర్ కుల వ్యవస్థ, సాంఘిక అసమానతల ను ఎదిరించి ఉన్నత విద్యాభ్యా సం చేసి భారత రాజ్యాంగం రచించడం ద్వారా అణగారిన వర్గాలకు రాజ్యాధికారం కోసం కృషి చేశారని కొనియాడారు అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపూడి దయాకర్, సీఎస్ఐ చర్చి పాస్టర్ సర్జన్ అంగ న్వాడి టీచర్ రేణుక, ఇద్మయ, కోల్లపూడి ఏసురత్నం, మామిడి ఇమ్మానుయేలు, కోలపూడి దేవి డ్, మాద ఏసు, మామిడి వసం త్, కోలపూడి కాంతయ్య, జాన్ వెస్లీ, దగ్గుపాటి సతీష్, వనపట్ల బాలస్వామి, శివనేని అబ్రహం, కుడితెట్టి సుధీర్, మామిడి ఇశ్రా యేలు, మామిడి కోటేశ్వర రావు, చింతమల్ల ప్రసాద్, కోలపూడి సతీష్, కుడితొట్టి మధు, కోల్లపూ డి దినేష్, భారతం జయరాజ్, మామిడి నవీన్, కోలపూడి రాజ శేఖర్, కుదుతొట్టి ఏసు, మామిడి సామెల్, తిరుపతిరావు తదిత రులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**నేరేడుచర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో శనివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరగ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్నవెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు, పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు రఫీక్ మాట్లాడుతూ సౌమ్యుడు యువకుడు ఐన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రహీముద్దీన్ విజయం కొరకు అహర్నిశల కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి బహుమతిగా ఇస్తామని తెలిపారు , ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కట్ల రామారావు మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరిప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ మండల ఉపాధ్యక్షులు అజయ్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి నాయకులు సత్తార్ కృష్ణారావు పెద్ద పంగ ఎలీషా జానయ్య వాడపల్లి నగేష్ నందిపాటి సులేమాన్ పురాణపు వీరప్ప రేపల్లె వీరప్పరాజు నాగయ్య కర్లం వినోద్ అజీజ్ భుజంగరావు సోమయ్య లక్ష్మయ్య సైదులు గుంటూరు శీను సాయితదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధికి చేయూతనిస్తాం

# నిరుపేద మహిళలను ఆదరిస్తాం :డా.మురళీకృష్ణ

**వైరా టౌన్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త)**



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో శనివారం ఇందిరమ్మ కాలనీ కి చెందిన నిరుపేద మహిళ గణేశుల కుమారి కి కుట్టు మిషన్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వైబుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాప మురళి కృష్ణ మాట్లాడుతూ, జీవనాపాధి కోసం మహిళలకు చేయూతనందిస్తామని నిరుపేద మహిళలను ఆదుకుంటున్నామని తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంతోమంది మహిళలకు జీవనోపాధి కోసం అన్ని రంగాల్లో వారికి చేయూత అందించి ఆదుకున్నామని తెలిపారు. కుటుంబ పోషణ నిమిత్తం శిక్షణ పొందిన అనేక మంది మహిళలకు గత ఐదు సంవత్సరాలుగా కుట్టుమిషన్లు అందిస్తున్నామని మురళీకృష్ణ తెలిపారు. నిహారిక పుట్టినరోజు పురస్కరించుకొని మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు నిరుపేద మహిళ కు కుట్టు మిషన్ ఇచ్చి ఆదుకోవడం మంచి కార్యక్రమం అని అన్నారు. పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా ఐ కేర్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, క్లబ్ సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు, వజినేపల్లి చక్రవర్తి, నల్లమోతు లక్ష్మీనారాయణ, రంగా సత్యనారాయణ, అబ్బూరి రమేష్, కొల్లా రాంబాబు, షిరిడి సాయిబాబా మందిరం కమిటీ సభ్యులు తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఐలయ్య ఎన్నికల ప్రచారం



**రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

రాజాపేట మండలంలో శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని చల్లూరు, రాజాపేట, నర్సాపురం, బొందుగుల, నమిల, కాల్వపల్లి, రఘునాథపురం గ్రామాలలో రోడ్ షో ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలనిద్దేశించి మాట్లాడారు. రాజాపేటలోని సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని అభ్యర్థి చింతల రవీందర్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అని కోరగా త్వరలోనే పూర్తి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయా గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఓటర్లను ప్రభుత్వ విప్ కోరారు.

# జాజిరెడ్డిగూడెం మండలంలో సమస్యాత్మక గ్రామాలు గుర్తింపు



సీఐ నాగేశ్వరరావు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 06 (ప్రభాత వార్త)**

డిసెంబర్ 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జాజిరెడ్డిగూడెం సర్కిల్ సీఐ నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. మూడు మండలాల్లో పరిస్థితిని పరిశీలించిన అనంతరం ముందస్తుగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని ఆయన తెలిపారు. జాజిరెడ్డిగూడెం మండలంలో సమస్యాత్మకంగా గుర్తించబడిన గ్రామాలు జాజిరెడ్డిగూడెం, కొమ్మాల, కుంచమర్తి, తిమ్మాపురం, అడివెంల, కాసర్ల పహాడ్, అర్వపల్లి అని సీఐ పేర్కొన్నారు. ఎన్నికల రోజున ఎలాంటి సంఘటనలు జరగకుండా, జాజిరెడ్డిగూడెం, కొమ్మాల, కుంచమర్తి, తిమ్మాపురం, అడివెంల, కాసర్ల పహాడ్, అర్వపల్లి గ్రామాల్లో నిర్వహణ బందోబస్తును సుమారు 100 మంది పోలీసు సిబ్బందితో ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ప్రజల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతానికి పోలీస్ చట్టం 30టి సెక్షన్ అమల్లో ఉందని, ఇది డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కాలంలో అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీలు విజయోత్సవ ర్యాలీలు, పటాకులు, గొడవలు జరపకూడదని సి ఐ హెచ్చరించారు. అలాగే సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఓటర్లు, సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ సభ్యులకు ఎన్నికల నిబంధనలను వివరించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి ఎస్ఐ ఈటా సైదులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

**మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త**





స్థానిక సంస్థల రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఉపసంహార చివరి రోజు (శనివారం) మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. మండలంలోని జప్తి వీరప్పగూడెం క్లస్టర్ పరిధిలో గల అన్నారం గ్రామ సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థిని సారెడ్డి అరుణ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో 10 వార్డులు ఉండగా 7వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మరో మూడు వార్డులకు ఈనెల 14న ఎన్నికలు జరగనున్నాయి. మండలంలోని ఐలాపురం క్లస్టర్ కేంద్ర పరిధిలో గల కుంట కింది తండా గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రూపావత్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ లోని 8 వార్డు మెంబర్స్ సైతం తేజావత్ నాగరాజు, తేజావత్ విజయ్, బాణావత్ నాగలక్ష్మి ‌ ్ర, రూపవతి శివ, రుపావత్ మోహన్, తేజావత్ సైదమ్మ, తేజావత్ జయమ్మ, రూపావత్ బుజ్జి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. అదే విధంగా మండలం పరిధిలోని సీత్యా తండాలో ధనావత్ శివ, ధనావత్ నాగ లక్ష్మి ‌ ్ర, ధనావత్ మంగ్యా, వార్డు మెంబర్లు ఏకాగ్రీవంగా ఎన్నిక కాగా ఐలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బాణావత్ శంకర్, బనావ జ్యోతి, రమావత్ గంగాధర్ వార్డ్ మెంబర్లు ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. మండలంలోని 44 గ్రామపంచాయతీలలో ఈ నెల 14న ఎన్నికలు జరగనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఎన్నికల శిక్షణ తరగతులకు హాజరు కాకపోతే సస్పెన్షన్ వేటే

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాత వార్త**



ఎన్నికల విధులకు, శిక్షణ తరగతులకు హాజరు కాని వారిపై సస్పెన్షన్ వేటు తప్పదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామపంచాయతీ సాధారణ మూడు విడతల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి శిక్షణ తరగతులకు ఎవరైనా గైర్హాజరు అయినా, ఎన్నికల విధులు ఆర్డర్ కాపీ తీసుకోకపోయిన, ఎన్నికల విధులకు హాజరు కాకపోయిన వారిపై సస్పెన్షన్ వేటు తప్పదని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధులు ప్రతి ఒక్కరు సక్రమంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు బాధ్యతతో విధులు నిర్వహించ ాలన్నారు. జోనల్, రిటర్నింగ్, ప్రిసైడింగ్, అధికారుల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ కలెక్టర్ హనుమంత రావు... మొదటి విడత జరిగే గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతి అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకుని విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఆలేరు, రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోతొలి విడతగా ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్, బొమ్మలరామారం, తుర్కపల్లి లోని మండలాలలో ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, స్టేజ్ 2 శిక్షణ లో జోనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ తరగతులలో కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమయ పాలనను పకాగా పాటిస్తూ, అప్రమత్తతో ఎన్నికలు నిర్వహిస్తే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ప్రత్యేక జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఆర్.ఓలు తమ బృందంలోని ఎన్నికల సిబ్బంది అందరికీ నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తప్పిదాలకు తావు లేకుండా సజావుగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయగలుగుతారన్నారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. శిక్షణా తరగతులలో సూచించిన అంశాలను విధిగా పాటించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించి, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జోనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక రుగ్మతల నివారణ వైపు పరిశోధనలు జరగాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో హెల్త్ సైకాలజీ అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానాటికి మానసిక రుగ్మతలు జరుగుతున్న దృశ్యం మనో వైజ్ఞానికులు వాటి నివారణకు పరిశోధనలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డా అరవింద్ కుమార్, బి ఎన్ రెడ్డి, తన్వీర్ మరియు

## అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి ని శనివారం అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ముడావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా అభ్యున్నతి కోసం తన జీవితాంతం కృషిచేసిన గొప్ప దార్శనికుడు మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అని అన్నారు .ఆయన ఆశయాలను సాధించేందుకు యువత కృషి



చేయాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్, ముడావత్ సూర్య నాయక్, రమావత్ రాముడు, ముడావత్ వెంకటేష్, వడ్త్యా వాలియా, బాణావత్ లాలు, రమావత్ టూలా, ధరావత్ జాంపా, బద్యా, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:**

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర ఉన్న మహనీయుని విగ్రహానికి..పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మిట్టపల్లి ఎ ాసులు, సైద ులు, శీను, న కిరేకంటి సైదులు వ ా ది గ ్, గార్లపాటి గోవం ్ధన్, శివ, కోటేషు, వంశి, చిన్న సైదులు, బిక్షమయ్య, రాము, కార్తీకు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364